# నేటి నిజం

website:www.netinijam.com

తెలుగు దినపత్రిక

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 14-4-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 189 పేజీలు:6 వెల: రూ.1/-


## నేడు అంబేద్కర్ విగ్రహావిష్కరణ.. ట్రాఫిక్ మళ్లింపు

హైదరాబాద్, ఏప్రిల్ 13:హైదరాబాద్ నగరంలో దేశ రాజ్యాంగ నిర్మాత, భావి భారత స్ఫూర్తిప్రదాత బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల ఎత్తయిన భారీ విగ్రహం ఆవిష్కరణ రేపు జరుగనుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ చుట్టూ ఆంక్షలు అమల్లో ఉంటాయి. ట్రాఫిక్ ను మళ్లించారు. మధ్యాహ్నం 1గంట నుంచి రాత్రి 8 గంటల వరకు వాహనాలకు అనుమతి లేదు. నల్లగుట్ట నుంచి మారియట్ హోటల్ సిగ్నల్, కట్టమైసమ్మ రోడ్, తెలుగుతల్లి ఫ్లైఓవర్, మింట్ కాంపౌండ్, బడా గణేష్, వీవీ స్టాచ్యూ, నెక్లెస్ రోటరీ, పీపుల్ ప్లాజా, జలవిహార్, సంజీవయ్య పార్క్, తిరిగి నల్లగుట్ట జంక్షన్ రూట్లు బంద్ ఉంటాయి..

## సిట్ తమకు ఎలాంటి సమాచారం ఇవ్వట్లేదు

### -నాంపల్లి కోర్టులో ఈడీ పిటీషన్ దాఖలు

హైదరాబాద్ ఏప్రిల్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : సిట్ తమకు ఎలాంటి సమాచారం ఇవ్వట్లేదని నాంపల్లి కోర్టులో ఈడీ పిటిషన్ దాఖలు చేసింది. ఇప్పటికే కేసు సమాచారం ఇవ్వాలని సిట్‌ను ఈడీ కోరింది. ఇూఎఖీ నమోదు చేసిన తరువాత కేసులో ఆర్థిక లావాదేవీలపై ఈడీ దృష్టి పెట్టింది. కేసులో ప్రధాన నిందితులు రాజశేఖర్, ప్రవీణ్ కస్టడీ కోరుతూ నాంపల్లి కోర్టులో పిటిషన్ వేసింది. ఈడీ దర్యాప్తునకు సిట్ సహకరించక పోవడంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. కాగా.. మరికాసేపట్లో ఈడీ కార్యాలయానికి కాన్ఫెడన్సిల్ రూమ్ కస్టోడీయన్ శంకర్ లక్ష్మి, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ సత్యనారాయణ వెళ్లనున్నారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్ కేసులో ఆర్థిక మూలలను వెతికే పనిలో ఈడీ ఉంది. ఈడీ నోటీసులు అందినప్పటికీ ఇద్దరు నిన్న హాజరుకాకపోవడం.. ఇవాళ హాజరవుతుండడంపై ఉత్కంఠ నెలకొంది. ప్రవీణ్, రాజశేఖర్ స్టేట్‌మెంట్స్ కోసం నాంపల్లి కోర్టులో ఈడీ కస్టడీ కోరనుంది. పబ్లిక్ డొమైన్ ద్వారా ఇప్పటికే వివరాలు సేకరించి, ఇఅఎఖీ నమోదు చేసింది. భారీ మొత్తంలో డబ్బులు చేతులు మారాయని ఈడీ గుర్తించింది. టీఎస్‌పీఎస్సీ నిందితుల వద్ద నుంచి సిట్ 7లక్షలు సేకరించింది. 40లక్షలు డబ్బులు చేతులు మారాయని గుర్తించింది.

## కేసీఆర్ లాంటి నాయకులు దేశానికి అవసరం : ప్రకాశ్ అంబేద్కర్

హైదరాబాద్, ఏప్రిల్ 13: శంషాబాద్ రూరల్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ముని మనువడు ప్రకాశ్ అంబేద్కర్ శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. ప్రకాశ్ అంబేద్కర్‌కు రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ ఘనస్వాగతం పలికారు. హైదరాబాద్ నగరం నడిబొడ్డున 125 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణలో ప్రకాశ్ అంబేద్కర్ పాల్గొననున్నారు.

ఈ సందర్భంగా ప్రకాశ్ అంబేద్కర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం విశ్వవ్యాప్తంగా గుర్తుండిపోతుందన్నారు. కేసీఆర్ లాంటి నాయకులు దేశానికి అవసరమని వివరించారు.

## అజ్ఞానాంధకారాలను చీల్చి జ్ఞానపు వెలుగులు విరజిమ్మిన మేధావి అంబేద్కర్ : సీఎం కేసీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 13:భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆయనను సీఎం కేసీఆర్ స్మరించుకున్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, దేశ గమనాన్ని మార్చడంలో అంబేద్కర్ పోషించిన పాత్ర, ఆయన జాతికి అందించిన సేవలను కేసీఆర్ గుర్తు చేసుకున్నారు.

అడ్డంకులను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలనే తాత్వికతకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితమే నిదర్శనం అని పేర్కొన్నారు. ఎంతటి పనైనా చిత్తశుద్ధితో, పట్టుదలతో కొనసాగిస్తే గమ్యం చేరుకోవడం ఖాయం. కుల వివక్ష, అంటరానితనం పట్ల ఏనాడూ వెనకడుగు వేయని ధీరోదాత్తుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆత్మనూన్యతకు, దుర్బలత్వానికి లోనుకాకుండా గొప్ప ఆలోచనలు చేస్తూ గెలుపు శిఖరాలకు చేరుకున్న విశ్వమానవుడు అంబేద్కర్ అని కేసీఆర్ పేర్కొన్నారు.

స్వరాజ్యంలో అజ్ఞానాంధకారాలను చీల్చి జ్ఞానపు వెలుగులు విరజిమ్మిన మేధావి అంబేద్కర్ అని కేసీఆర్ కొనియాడారు. సమస్త శాస్త్రాలను ఔపోసన పట్టిన మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్. ప్రజాస్వామ్యం, అంటరానితనం, మతమార్పిడులు, స్త్రీల హక్కులు, మతం, ఆర్థిక వ్యవస్థ, చరిత్ర, వర్ణ వివక్షత, ఆర్థిక వ్యవస్థ తదితర అంశాలపై అంబేద్కర్ రచనలు, ప్రసంగాలు ఆలోచింపజేశాయి. అసమానతలు లేని ఆధునిక భారతాన్ని ఆవిష్కరించేందుకు అన్ని వ్యవస్థల్లో సమాన హక్కుల కోసం జీవితాంతం పరితపించిన ఆదర్శమూర్తి అంబేద్కర్. తన మేధస్సుతో మదించి ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగానికి రూపమిచ్చారు. నేడు అణగారిన వర్గాలు అనుభవిస్తున్న ఫలాలు అంబేద్కర్ సమకూర్చినవే అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : మంత్రి గంగుల

కరీంనగర్, ఏప్రిల్ 13:రాష్ట్రంలోని అన్ని కులాలు ఆత్మగౌరవంతో బతకాలనే సంకల్పంతో ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. కరీంనగర్ పట్టణంలోని 14వ డివిజన్ సప్తగిరి కాలనీలో గౌడ , రజక, మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణాలకు నగర మేయర్ యాదగిరి సునీల్ రావు తో కలిసి మంత్రి భూమి పూజ చేశారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రతి ఒక కులానికి ప్రభుత్వ భూమితో పాటు భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు , గత ప్రభుత్వాలు ప్రజా సమస్యలను, ఇచ్చిన హామీలను పట్టించుకోలేదని ఆరోపించారు.

తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని గుర్తు చేశారు. కరీంనగర్ అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ రూ. 100 కోట్లు కేటాయించారని అన్నారు. నగర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. నగరంలో ఎక్కడ చూసినా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచుతున్నామని అన్నారు.

కరీంనగర్ ను పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని దానిలో భాగంగా మానేరు రివర్ ఫ్రంట్, కేబుల్ బ్రిడ్జి వంటి ప్రాజెక్టునలు సీఎం ఇచ్చారని తెలిపారు. మానే రివర్ ఫ్రంట్ పనులను ఆగస్టు 15 వరకు పూర్తి చేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ కార్పొరేటర్లు దిండిగాల మహేశ్, బోనాల శ్రీకాంత్ తోట రాములు, గుగ్గిల్ల జయశ్రీ, గందె మాధవి, మహేశ్ ఐలేందర్ యాదవ్, బండారు వేణు, భూమా గౌడ్ కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో పలుచోట్ల వర్షం.. ఉక్కపోత నుంచి ఉపశమనం

హైదరాబాద్, ఏప్రిల్ 13:హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో గురువారం సాయంత్రం వర్షం కురిసింది. జగద్గిరిగుట్ట, చింతల్, బాలానగర్, చంపాపేట్, సరూర్‌నగర్, చైతన్యపురిలో వానపడింది. సైదాబాద్ పరిసర ప్రాంతాల్లో వడగళ్లతో వర్షం కురవగా.. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. బోయినపల్లి, తిరుమలగిరి, అల్వాల్, బొల్లారం, ప్యాట్నీ, ప్యారడైజ్, బేగంపేట, చిలకలగూడ, మారేడుపల్లితో పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. అలాగే పలుప్రాంతాల్లో ఈదురుగాలులతో వర్షం కురిసింది.

గాలులతో హైకోర్టు సమీపంలో చెట్టు నేలకొరిగింది. దాంతో ముగ్గురికి గాయాలయ్యాయి. సిటీ కాలేజీ వెనుక వైపున రోడ్డులో చెట్టు కూలడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. సమాచారం అందుకున్న ట్రాఫిక్‌ను పోలీసులు క్లియర్ చేస్తున్నారు. పొద్దంతా ఎండలు దంచికొట్టాయి. దాదాపు 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. సాయంత్రం ఒక్కసారిగా ఈదురుగాలులతో వర్షం కురవడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. దాంతో జనమంతా ఎండవేడి నుంచి ఉపశమనం కలిగింది.

## స్వరాష్ట్రంలో నాణ్యమైన విద్య : బోయినపల్లి వినోద్‌కుమార్



కరీంనగర్, ఏప్రిల్ 13: స్వరాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందిస్తున్నదని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని కృషిభవన్‌లో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు వివిధ పోటీ పరీక్షల కోసం నిర్వహిస్తున్న వారధి స్టడీ సెంటర్‌ను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పలు అంశాల గురించి మాట్లాడారు.

ప్రతి ఒక్కరూ సమయాన్ని సద్వినియోగం చేసుకుని ఏకాగ్రతతో చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలని సూచించారు. స్టడీ సెంటర్‌కు అవసరం ఉన్న పుస్తకాలు, స్టడీ చైర్లు, ప్యాడ్లు అందిస్తామన్నారు. రీడింగ్ సెంటర్‌లో యువత చదువును ఎలా కొనసాగిస్తున్నారో అనే విషయాన్ని అభ్యర్థుల నుంచి అడిగి తెలుసుకున్నారు. రీడింగ్ సెంటర్‌లో అభ్యర్థుల జీకే పరిజ్ఞానాన్ని పరీక్షించారు.

ప్రతిమ ఫౌండేషన్ కల్పిస్తున్న రీడింగ్ సెంటర్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అభ్యర్థులకు సూచించారు. స్టడీ సెంటర్‌కు వచ్చి ప్రిపేర్ అయిన 39 మంది వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాలు సాధించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని రీడింగ్ సెంటర్‌లో అభ్యర్థులందరికీ ఉచితంగా లస్సీని అందజేయన్నట్లు ప్రకటించారు. ఆయన వెంట నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, నాయకులు ఉన్నారు.

## జాతీయ రోజ్ గార్ మేళాను ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:జాతీయ రోజ్ గార్ మేళా ను ఉద్దేశించి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న వీడియో కాన్ఫరెన్సింగ్ మాధ్యమం ద్వారా ప్రసంగించారు. ప్రభుత్వం లోని వేరువేరు విభాగాల లో మరియు వేరు వేరు సంస్థల లో కొత్త గా ఉద్యోగం లో నియమించిన వ్యక్తుల కు దాదాపు గా 71,000 నియామక పత్రాల ను ఆయన పంపిణీ చేశారు. దేశవ్యాప్తం గా ఎంపిక చేసిన కొత్త ఉద్యోగుల లో భారత ప్రభుత్వం లోని వేరు వేరు హోదాల లో/ఉద్యోగాల లో చేరతారు. వారి లో ట్రైన్ మేనేజర్, స్టేశన్ మాస్టర్, సీనియర్ కమర్శియల్ కమ్ టికెట్ క్లర్క్, ఇన్స్ పెక్టర్, సబ్ ఇన్స్ పెక్టర్ స్, కానిస్టేబుల్, స్టెనోగ్రాఫర్, జూనియర్ అకౌంటెంట్, పోస్టల్ అసిస్టెంట్, ఇన్ కమ్ టాక్స్ ఇన్స్ పెక్టర్, టాక్స్ అసిస్టెంట్, సీనియర్ డ్రాఫ్ట్ మన్, జెఇ/సూపర్ వైజర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, టీచర్, లైబ్రేరియన్, నర్స్, ప్రొబేశనరీ ఆఫీసర్స్, పిఎ, ఎమ్ టిఎస్ తదితరులు ఉన్నారు. కొత్త గా ఉద్యోగం లోకి చేర్చుకొన్న వ్యక్తుల కు కర్మయోగి ప్రారంభ్ మాధ్యం ద్వారా వారంతట వారే శిక్షణ ను పొందే అవకాశం దక్కనుంది. కర్మయోగి ప్రారంభ్ అనేది ఒక ఆన్ లైన్ ఓరియంటేశన్ కోర్సు. ప్రభుత్వం లో వివిధ విభాగాల లో కొత్త గా నియమితులు అయిన వారందరి కోసం ఉద్దేశించిందే ఈ కర్మయోగి ప్రారంభ్ కోర్సు. ప్రధాన మంత్రి ప్రసంగాని కై 45 స్థానాల ను మేళా తో జోడించడం జరిగింది.

సభికుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, మంగళప్రదం అయినటువంటి బైశాఖి సందర్భం లో దేశ ప్రజల కు అభినందనల ను తెలియ జేశారు. నియామక పత్రాన్ని అందుకొంటున్నందుకు గాను అభ్యర్థుల ను మరియు వారి కుటుంబాల ను కూడా ఆయన అభినందించారు.

అభివృద్ధి చెందినటువంటి ఒక భారతదేశం యొక్క సంకల్పాల ను సాధించడాని కి ప్రభుత్వం యువతీ యువకుల యొక్క ప్రతిభ కు మరియు వారి శక్తి కి సరి అయినటువంటి అవకాశాల ను అందించేందుకు కంకణం కట్టుకొంది అని ప్రధాన మంత్రి అన్నారు. ఎన్ డిఎ పాలన లో ఉన్న రాష్ట్రాల లో గుజరాత్ మొదలుకొని అసమ్ వరకు, ఉత్తర్ ప్రదేశ్ మొదలుకొని మహారాష్ట్ర వరకు ప్రభుత్వం లో భర్తీ చేసుకొనే ప్రక్రియ వేగవంతం గా చోటు చేసుకొంటోంది అని ప్రధాన మంత్రి ప్రముఖం గా ప్రకటించారు. మధ్య ప్రదేశ్ లో నిన్ననే 22,000 కు పైగా గురువుల కు భర్తీ సంబంధి పత్రాల ను ఇవ్వడం జరిగింది అని ఆయన తెలిపారు. "దేశం లోని యువతీ యువకుల పట్ల మాకు ఉన్న నిబద్ధత కు ఈ రోజ్ గార్ మేళా రుజువు గా ఉంది." అని ఆయన అన్నారు.

ప్రపంచం లో అత్యంత వేగం గా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ లలో ఒక ఆర్థిక వ్యవస్థ గా భారతదేశం ఉంది అని ప్రధాన మంత్రి వెల్లడిస్తూ మాంద్యం మరియు మహమ్మారి ప్రపంచవ్యాప్త సవాళ్ళు గా ఉన్న స్థితి లో భారతదేశాన్ని ఒక ఆశాకిరణం గా ఇతర దేశాలు భావిస్తున్నాయన్నారు. "కొత్త అవకాశాల కు తలుపుల ను తెరచినటువంటి విధానాల తో మరియు వ్యూహాల తో నేటి 'న్యూ ఇండియా' ముందుకు సాగిపోతోంది", అని ఆయన అన్నారు. 2014 వ సంవత్సరం అనంతర కాలం లో, భారతదేశం అంతకు మునుపు ఉన్నటువంటి కాలాల్లో అనుసరించినటువంటి 'ఏదైనా జరిగిన తరువాత దాని గురించి స్పందించడానికి వేచి ఉండే' ధోరణి కి భిన్నం గా 'ఏదైనా జరిగిన తరువాత దాని గురించి స్పందించడానికి వేచి ఉండ కుండా ఏదో ఒక చొరవ ను తీసుకొనే' వైఖరి ని అవలంబించింది అని ఆయన అన్నారు. "తత్ఫలితం గా 21 వ శతాబ్ది లోని మూడో దశాబ్దం ఇదివరకు ఊహ కు అయినా అందని అటువంటి స్థాయి లో ఉద్యోగ అవకాశాల కు మరియు స్వతంత్రోపాధి కి సాక్షి గా ఉన్నది. పది సంవత్సరాల కిందట ఉనికి లో అయినా లేని అటువంటి అనేక రంగాల ను యువత కనుగొంటున్నది" అని ప్రధాన మంత్రి అన్నారు. స్టార్ట్-అప్స్ లోని ఉత్సాహానికి మరియు భారతదేశ యువతీ యువకుల లోని ఉత్సాహాని కి సంబంధించిన కొన్ని ఉదాహరణల ను ప్రధాన మంత్రి ఇస్తూ, స్టార్ట్-అప్స్ 40 లక్షల కు పైచిలుకు ప్రత్యక్ష నౌకరీల ను లేదా పరోక్ష కొలువుల ను అందించాయని తెలియ జేసిన ఒక నివేదిక ను గురించి ప్రస్తావించారు. డ్రోన్ స్ మరియు క్రీడల రంగం.. ఇవి ఉద్యోగ కల్పన తాలూకు సరిక్రొత్త మార్గాలు గా వెలిశాయి అని కూడా ఆయన చెప్పారు.

"ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ యొక్క ఆలోచన మరియు వైఖరి అనేది స్వదేశీ ఉత్పత్తుల వైపు మొగ్గు చూపడం, ఇంకా స్థానికం గా తయారైన ఉత్పాదనల ను బలపరచడం వంటి వాటి కంటే విస్తృతమైంది" అని ప్రధాన మంత్రి అన్నారు. ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ పల్లెలు మొదలుకొని నగరాల వరకు కోట్ల కొద్దీ ఉద్యోగ అవకాశాల ను కల్పించే ఒక 'ఉద్యమం' " అని ఆయన చెప్పారు. ఈ సందర్భం లో ఆయన దేశీయం గా రూపుదిద్దిన అత్యాధునిక మానవ నిర్మిత ఉపగ్రహాలు మరియు సెమి-హై-స్పీడ్ ట్రైన్స్ తాలూకు ఉదాహరణ లను ఇచ్చారు. గడచిన 8-9 ఏళ్ల లో భారతదేశం లో ముప్ఫయ్ వేల కు పైగా ఎల్ హెచ్ బి కోచ్ లను తయారు చేయడం జరిగిందన్నారు. ఈ కోచ్ లకు అవసరపడిన సాంకేతిక పరిజ్ఞానం మరియు ముడి పదార్థాలు భారతదేశం లో వేల కొద్దీ కొలువుల ను అందించాయి అని ఆయన అన్నారు.

భారతదేశం లోని ఆట వస్తువుల తయారీ పరిశ్రమ ను ఒక ఉదాహరణ గా ప్రధాన మంత్రి పేర్కొంటూ, భారతదేశం లో బాలలు దశాబ్దాల పాటు దిగుమతి అయిన ఆట వస్తువుల తోనే ఆటలు ఆడుకొంటూ వచ్చారని వివరించారు. ఆ ఆట బొమ్మలు మంచి నాణ్యమైనవి గాని లేదా భారతదేశ బాలల ను దృష్టి లో పెట్టుకొని రూపొందించినవి గాని కాదు అని ఆయన అన్నారు. దిగుమతి అయ్యే ఆట వస్తువుల కు నాణ్యత సంబంధి ప్రమాణాల ను ప్రభుత్వం ఏర్పరచింది, అంతేకాదు దేశీయం గా ఆట బొమ్మల పరిశ్రమ ను ప్రోత్సహించడం కూడా మొదలు పెట్టింది అని ప్రధాన మంత్రి వెల్లడించారు. దీనికి ఫలితం గా, భారతదేశం లో ఆట వస్తువుల తయారీ పరిశ్రమ యొక్క ముఖచిత్రం ఆసాంతం మార్పుల కు లోను కావడం తో పాటు అసంఖ్యాకం గా ఉద్యోగ అవకాశాల ను కల్పించడం లో ఒక ముఖ్యమైన పాత్ర ను కూడా పోషించింది అని ప్రధాన మంత్రి అన్నారు.

భారతదేశం లోని రక్షణ రంగ పరికరాల ను కేవలం దిగుమతి చేసుకోవలసిందేనన్న దశాబ్దాల నాటి మనస్తత్వాన్ని గురించి ప్రధాన మంత్రి చెప్తూ, దేశీయ తయారీదారు సంస్థల ను విశ్వసించే సరళి ద్వారా ప్రభుత్వం ఈ వైఖరి ని మార్చివేసిందని, ఫలితం గా భారతదేశం లో మాత్రమే తయారు చేసేటటువంటి సామగ్రి, ఇంకా ఆయుధాల తో కూడిన 300 లకు పైగా ఉత్పత్తుల జాబితా ను సాయుధ బలగాలు రూపొందించడానికి ఈ విధానం దారి తీసిందని ఆయన అన్నారు. 15,000 కోట్ల రూపాయల విలువ కలిగిన రక్షణ సామగ్రి ని ప్రపంచం లోని అనేక దేశాల కు ఎగుమతి చేయడం జరుగుతోంది అని ఆయన తెలిపారు.

గత కొన్నేళ్లలో మొబైల్ ఫోన్ల తయారీ రంగంలో సాధించిన పురోగతిని కూడా శ్రీ మోదీ ప్రస్తావించారు. స్థానిక తయారీని ప్రోత్సహించడం ద్వారా, అందుకు ప్రోత్సాహకాలు అందించడం ద్వారా భారతదేశం చాలా విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేసిందని, భారతదేశం ఇప్పుడు స్థానిక డిమాండ్ ను తీర్చడంతో పాటు మొబైల్ హ్యాండ్ సెట్ లను ఎగుమతి చేస్తోందని ఆయన అన్నారు.

ఉపాధి కల్పనలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెట్టుబడుల పాత్రను కూడా ప్రధాన మంత్రి ప్రముఖంగా వివరించారు. రోడ్లు, రైల్వేలు, ఓడరేవులు, భవనాలు వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం మూలధన వ్యయానికి పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. మౌలిక సదుపాయాల ఉపాధి అవకాశాలను ప్రస్తావిస్తూ, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో మూలధన వ్యయం నాలుగు రెట్లు పెరిగిందని ప్రధాన మంత్రి తెలియజేశారు.

2014కు ముందు, ఆ తర్వాత జరిగిన పరిణామాలను ఉదాహరణగా చూపుతూ, 2014కు ముందు ఏడు దశాబ్దాల కాలంలో కేవలం 20,000 కిలోమీటర్ల రైల్వే ట్రాక్ ల విద్యుదీకరణ మాత్రమే జరిగిందని, అయితే గత తొమ్మిదేళ్లలో 40,000 కిలోమీటర్ల రైలు మార్గాల విద్యుదీకరణ జరిగిందని ప్రధాన మంత్రి చెప్పారు. 2014కు ముందు నెలకు 600 మీటర్లుగా ఉన్న మెట్రో రైలు మార్గాల నిర్మాణం నేడు నెలకు 6 కిలోమీటర్లకు పెరిగిందని తెలిపారు. 2014కు ముందు దేశంలో 70 జిల్లాలకే గ్యాస్ నెట్ వర్క్ పరిమితమైందని, ఇప్పుడు ఆ సంఖ్య 630 జిల్లాలకు పెరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల పొడవు గురించి ప్రస్తావిస్తూ, 2014 తర్వాత ఇది 4 లక్షల కిలోమీటర్ల నుంచి 7 లక్షల కిలోమీటర్లకు పెరిగిందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. "రోడ్లు గ్రామాలకు అనుసంధానం అయినప్పుడు ఇది మొత్తం పర్యావరణ వ్యవస్థలో వేగవంతమైన ఉపాధి కల్పనకు దారితీస్తుంది", అని ఆయన అన్నారు. విమానయాన రంగం గురించి ప్రస్తావిస్తూ, 2014లో 74 విమానాశ్రయాలు ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య 148కి పెరిగిందని శ్రీ మోదీ తెలిపారు. విమానాశ్రయ కార్యకలాపాల్లో ఉపాధి అవకాశాలను కూడా ఆయన ప్రస్తావించారు. ఎయిరిండియా విమానాల కోసం రికార్డు స్థాయిలో ఆర్డర్ చేయడం, మరికొన్ని కంపెనీల ప్రణాళికలను ఆయన ప్రస్తావించారు. గతంతో పోలిస్తే కార్గో హ్యాండ్లింగ్ రెట్టింపు అయిందని, సమయాన్ని సగానికి తగ్గించడంతో పోర్టు రంగం కూడా ఇదే విధమైన పురోగతిని సాధిస్తోందని ఆయన అన్నారు. ఈ పరిణామాలు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలను సృష్టిస్తున్నాయి.

2014కు ముందు దేశంలో 400 కంటే తక్కువ మెడికల్ కాలేజీలు ఉంటే, నేడు 660 మెడికల్ కాలేజీలు ఉన్నాయని చెప్పారు. అదేవిధంగా అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ సీట్లు 2014 లో ఉన్న 50 వేల నుండి లక్షకు పైగా పెరిగాయని, నేడు పట్టభద్రులైన వైద్యుల సంఖ్య రెట్టింపుకు పైగా ఉందని తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఎఫ్ పీవోలు, స్వయం సహాయక సంఘాలకు లక్షల కోట్ల రూపాయల సాయం అందుతోందని, నిల్వ సామర్థ్యాన్ని పెంచుతున్నామని, 2014 తర్వాత 3 లక్షలకు పైగా కామన్ సర్వీస్ సెంటర్లు ఏర్పాటు చేశామని, ఆరు లక్షల కిలోమీటర్లకు పైగా ఆప్టికల్ ఫైబర్ వేశామని, పీఎంఏవై కింద 3 కోట్ల ఇళ్లలో 2.5 కోట్లకు పైగా ఇళ్లను గ్రామాల్లో నిర్మించామని, 10 కోట్లకు పైగా మరుగుదొడ్ల నిర్మాణం జరిగిందని, 1.5 లక్షలకు పైగా వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు అయ్యాయని, వ్యవసాయ రంగం లో యాంత్రికరణ పెరిగిందనితెలిపారు. . "ఇవన్నీ భారీగా ఉపాధి అవకాశాలను సృష్టించాయి", అని ఆయన అన్నారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పెరగడం, చిన్న పరిశ్రమలను భాగస్వామ్యం చేయడం గురించి కూడా శ్రీ మోదీ ప్రస్తావించారు. ప్రధానమంత్రి ముద్ర యోజన ఇటీవలే 8 సంవత్సరాలు పూర్తి చేసుకుందని ఆయన పేర్కొన్నారు.

ఈ పథకం కింద రూ. 23 లక్షల కోట్లకు పైగా బ్యాంకు గ్యారంటీ లేని రుణాలు పంపిణీ చేశామని, లబ్ధిదారుల్లో 70 శాతానికి పైగా మహిళలే ఉన్నారని తెలిపారు. ఈ పథకం 8 కోట్ల మంది కొత్త ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను సృష్టించింది.

### నేటి కందం- నేటికి అందం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం



-రాధశ్రీ

(ఏప్రిల్ 14 బి.ఆర్. అంబేద్కర్ జయంతి..)

సెల్:9494481210




# దేశవ్యాప్తంగా అగ్నిమాపకదళాల తీవ్ర కొరత?!

## (14 ఏప్రిల్ 'జాతీయ అగ్నిమాపకదళ సేవల దినోత్సవం' సందర్భంగా)

14 ఏప్రిల్ 1944న ముంబాయ్ డాక్ విష్పోటన మంటల్లో ప్రాణాలు కోల్పోయిన 71 మంది అగ్నిమాపక సిబ్బంది జ్ఞాపకార్థం ప్రతి ఏటా 14 ఏప్రిల్‌న 'జాతీయ అగ్నిమాపకదళ సేవల దినోత్సవం (నేషనల్ ఫైర్ సర్వీసెస్ డే)' నిర్వహించుట జరుగుతోంది. జాతీయ అగ్నిమాపక సేవల దినం-2023 సందర్భంగా అగ్నిమాపకదళ శిక్షణ కేంద్రంలోని 'అమరవీరుల స్మారక చిహ్నం' వద్ద శ్రద్ధాంజలి ఘటించి, రెండు నిమిషాల నిశ్శబ్దాన్ని పాటిస్తారు. అగ్నిమాపక సిబ్బంది అమూల్య సేవలను కొనియాడేందుకు ఏప్రిల్ 14 నుంచి 20 వరకు 'అగ్నిమాపక వారోత్సవాలు' లేదా 'అగ్నిమాపకదళ సేవల వారోత్సవాలు' పాటించుట కూడా జరుగుతోంది. అగ్నిమాపకదళ సభ్యులకు, సాధారణ జనాలకు అవగాహనలు, అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, ముద్రణ సామాగ్రి పంచడం, గోడ పత్రికలు, సామాజిక మాధ్యమాల్లో ప్రచారాలు నిర్వహించుట జరుగుతుంది.

### అగ్నిమాపకదళ సేవల వారోత్సవాలు:

అగ్నిమాపకదళ సేవల వారోత్సవాల్లో నగర ప్రధాన కూడళ్ళలో నమూనా అగ్నిమాపకదళ ప్రదర్శనలు, అగ్నిమాపక సిబ్బంది కవాతులు, విధినిర్వహణలో అసమాన ప్రతిభ కనబరిచిన సిబ్బందికి సన్మానాలు లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. అగ్నికి ఆహుతి అయిన ఆస్తిని జాతీయ నష్టంగా గుర్తించాలని, అగ్ని ప్రమాదాలను నివారించే చర్యలు తీసుకోవాలని, మంటలు అంటుకున్నపుడు సత్వరమే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించి ఆస్తి, ప్రాణ నష్టాన్ని తగ్గించడం లాంటి చర్యలు చేపట్టుటలో ప్రజలు జాగృతం కావాలని అవగాహన కల్పిస్తారు.

### అగ్నిమాపక కేంద్రాల కొరతలో భారతం:

జనావాసాలు, విద్యాలయాలు, సమావేశాలు, భవనాలు, పరిశ్రమలు, విమానయానాలు, అడవులు లాంటి అనేక ప్రదేశాలకు అగ్నిమాపకదళ సేవలు అవసరం అవుతాయి. అగ్నిమాపక సిబ్బంది, విష్పోటన రసాయనాల నిపుణులు, అత్యవసర వైద్య సిబ్బంది, ఆపరేటర్లు, మెకానిక్స్, స్వచ్ఛంధ సేవా కార్యకర్తలకు సరైన శాస్త్రీయ అగ్నిమాపక శిక్షణ అవసరం అవుతుంది. ఎరుపు (మంట), నీలి (నీరు) రంగు రిబ్బన్లను అగ్నిమాపకదళ సభ్యులు ధరిస్తారు. మన దేశ జనాభాకు 8,559 అగ్నిమాపక కేంద్రాల అవసరం ఉండగా, 2,987 కేంద్రాలు మాత్రమే సేవలు అందిస్తున్నాయి. ఫైర్ సర్వీసులు, సివిల్ డిఫెన్స్, హోంగార్డుల సేవలను అగ్నిమాపక విభాగం తీసుకుంటుంది. అత్యవసర సేవలను సాధారణ ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు కేంద్ర ప్రభుత్వం టోల్ ఫ్రీ ఫోన్ సౌకర్యం 112 - నేషనల్ ఎమర్జన్సీ, 100 - పోలీస్, 101 - ఫైర్, 102 - అంబులెన్స్, 108 - ప్రకృతి వైపరీత్యాల నియంత్రణ సేవలు 24 గంటలు పని చేస్తున్నాయి.

మన ప్రాణాలనే కాకుండా ఆస్తి నష్ట నివారణ, ఇతర జీవుల రక్షణకు తమ ప్రాణాలను సహితం అడ్డుపెట్టి, నిస్వార్థ సేవలు అందిస్తున్న అగ్నిమాపకదళ సభ్యులకు వినయపూర్వక కృతజ్ఞతలను తెలియజేద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# ఎక్సైజ్ శాఖ మంత్రి ఇలాఖలో విచ్చలవిడిగా రాజ్యమేలుతున్న కల్తీకల్లు

## -కల్తీ కల్లు మృతి ముమ్మాటికీ కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యమే
## -బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్

మహబూబ్ నగర్ ఏప్రిల్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ):మహబూబ్ నగర్ జిల్లాలో కల్తీ కల్లువల్ల ఒకరు చనిపోవడంతోపాటు పలువురు ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్లాడుతుండటం సహించరాని నేరం ?బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. ఇది ముమ్మాటికీ కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యమే నని పేర్కొన్నారు.ఎక్సైజ్ శాఖ మంత్రి ఇలాఖలో విచ్చలవిడిగా కల్తీకల్లు రాజ్యమేలుతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.తక్షణమే బాధ్యులను అరెస్ట్ చేసి జైలుకు పంపాల్సిందే ? బండి సంజయ్ డిమాండ్ చేసారు.కల్తీకల్లు మాఫియాపై ఉక్కుపాదం మోపని పక్షంలో బీజేపీ పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఖమ్మం జిల్లాలో జరుగుతున్న ఆత్మీయ సమావేశాల్లో బీఆర్ఎస్ నేతల నిర్లక్ష్యంవల్ల బాణాసంచా నిప్పు రవ్వలు ఇంటిపై పడి ఇద్దరు వ్యక్తులు మృతి చెందడంపట్ల ఆయన తీవ్ర దిగ్బ్రాంతిని వ్యక్తం చేసారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన బాధితులందరికీ తక్షణమే మెరుగైన వైద్య సహాయం అందించాలని, మృతుల, క్షతగాత్రుల కుటుంబాలను అన్ని విధాలా సాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.బీఆర్ఎస్ నేతల ఆనందం కోసం సామాన్య ప్రజల ప్రాణాలతో చెలగాటమాడతారా? తక్షణమే బాధ్యులైన బీఆర్ఎస్ నేతలపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని,బండి సంజయ్ డిమాండ్ చేసారు.

# రాష్ట్రంలో భగ్గుమంటున్న భానుడు

## మండుతున్న ఎండలతో బయటకు రావాలంటేనే భయపడిపోతున్న ప్రజలు
## -రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలపైనే నమోదవు
## -రాష్ట్ర వ్యాప్తంగా అరెంజ్ అలేర్ట్ జారీ చేసిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం

హైదరాబాద్ ఏప్రిల్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: రాష్ట్రంలో భానుడు భగ్గుమంటున్నాడు. రెండు రోజుల వ్యవధిలోనే ఉష్ణోగ్రతలు బాగా పెరిగాయి. మండుతున్న ఎండలతో బయటకు రావాలంటేనే ప్రజలు భయపడిపోతున్నారు. మరోవైపు, బుధవారం నుంచి రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలపైనే నమోదవుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రాష్ట్రంలో పగటిపూట ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. సాధారణం కంటే 2-4 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. రాత్రిపూట ఉష్ణోగ్రతలు కూడా మరింత పెరిగాయి. దీంతో రాత్రిళ్లు ఉక్కపోత మరింత ఎక్కువకానుంది. అలాగే పగటి పూట ఉష్ణోగ్రతలు కనిష్ఠంగా 39 డిగ్రీల నుంచి గరిష్టంగా 42 డిగ్రీల మధ్య నమోదయ్యే అవకాశం ఉంది. గురువారం 23 జిల్లాలకు అరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆ జిల్లాల్లో అప్రమత్తత హెచ్చరికలను జారీ చేశారు. గురువారం అన్ని జిల్లాల్లోనూ సగటున 38-44 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. మధ్య భారతం నుంచి దక్షిణ భారతం వరకు విస్తరించిన ద్రోణి బలహీనపడడంతో రాష్ట్రంలో వర్షాలు తగ్గాయి. దాదాపు అన్ని ప్రాంతాల్లో ఎండ తీవ్రత పెరిగింది. పశ్చిమ దిశగా వస్తున్న పొడిగాలులతో వాతావరణం వేడెక్కింది.వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉంది. ఒక్కోసారి ప్రాణాలకు ముప్పు కూడా ఏర్పడుతుంది. అలాగే ఇతర వ్యాధులు వ్యాప్తి చెందుతాయి. కనుక వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. వేసవిలో చమట ఎక్కువ పడుతుంది కనుక సాధ్యమైనంత వరకు ప్రతి ఒక్కరూ నాలుగు నుంచి ఐదు లీటర్ల నీటిని తీసుకోవాలి. కూల్‌డ్రింక్ కు బదులు మజ్జిగ, పండ్ల రసాలు తాగడం ఉత్తమం. ఎండ నుంచి ఇంటికి వచ్చిన వారు నిమ్మరసం తాగాలి. వేసవి ఉపశమనం కోసం కర్బూజ, దోసకాయలు, ఇతర పండ్లను తీసుకోవాలి.సాధ్యమైనంత వరకు నల్లటి దుస్తులు ధరించకుండా బాగా వదులుగా ఉండే దుస్తులను ధరించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి. అవసరమైతే తప్ప సాధ్యమైనంత వరకు ఇంటి పట్టునే ఉండడం మంచిది. తప్పనిసరిగా బయటకు వెళ్లాల్సి వస్తే ఉదయం 11 గంటలలోపు పని ముగించుకుని ఇంటికి చేరాలి. బయటకు వెళ్లే వారు ఎండ నుంచి రక్షణ కోసం కూలింగ్ గ్లాసెస్, టోపి, హెల్మెట్, గ్లౌజ్ లు వాడాలి. బయటకు వెళ్లే ముందు సన్ స్క్రీన్ లోషన్ రాసుకోవాలి. మసాలాతో కూడిన ఆహారానికి సాధ్యమైనంత వరకు దూరంగా ఉండాలి.

# చిన్న దొర ఆధ్వర్యంలో నడిచిన సిట్ రిపోర్టు : వైఎస్ షర్మిల

హైదరాబాద్ ఏప్రిల్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీలో సిట్ విచారణపై వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల విమర్శలు గుప్పించారు. "టీఎస్‌పీఎస్సీలో లీక్ అయినవి 15 పేపర్లు, రద్దు అయినవి 6 పరీక్షలు, రోడ్డున పడ్డది 10లక్షల మంది నిరుద్యోగులు. 'కీలక నిందితులు' అని తేల్చింది ఇద్దరిని మాత్రమే. ఇదీ చిన్న దొర ఆధ్వర్యంలో నడిచిన సిట్ రిపోర్టు" అంటూ వ్యాఖ్యలు చేశారు. గతంలో డ్రగ్స్ కేసు, ఎమ్మెల్యేల కొనుగోలు కేసులాగే టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాల కుంభకోణాన్ని సిట్ నీరుగార్చే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఒక్క పేపర్ లీక్ అయితే బయటికి పొక్కే విషయం, 15 పేపర్లు లీక్ అయ్యేదాకా బయటకు రాలేదంటే ఇందులో ప్రభుత్వ పెద్దల ప్రమేయం లేదంటారా? అని ప్రశ్నించారు. సర్వర్ నుంచి పేపర్స్ లీక్ అయ్యాయంటే ముఖ్యమైన మంత్రి కేటీఆర్ ప్రమేయం లేదంటారా? అని నిలదీశారు. ఇంత జరిగినా బోర్డును ప్రక్షాళన చేయలేదంటే ఇంకా కొలువులు అమ్ముకునే ఉద్దేశం తమకుందా అంటూ వైఎస్సార్టీపీ చీఫ్ మండిపడ్డారు."మీరు నిర్దోషులైతే సీబీఐ దర్యాప్తుకు ఎందుకు భయపడుతున్నట్లు?. నిరుద్యోగుల జీవితాలతో చలగాటం ఆడుతున్నారా?" అంటూ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కొలువులు లేక నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నా సిగ్గురాని ఈ ప్రభుత్వానికి.. నిరుద్యోగుల గోస పట్టదన్నారు. నిరుద్యోగుల కోసమే టీ - సేవ్ ఏర్పడిందని తెలిపారు. విద్యార్థులు, నిరుద్యోగులకు న్యాయం జరిగే దాకా పార్టీలకు అతీతంగా టీ - సేవ్ పోరాడుతుందన్నారు. ఇందులో నిరుద్యోగులు, విద్యార్థులు కూడా భాగస్వాములై ఈ నెల 17న ఇందిరాపార్క్ వద్ద జరిగే నిరాహార దీక్షకు పెద్ద ఎత్తున తరలివచ్చి, ప్రభుత్వ కుట్రను తిప్పికొట్టాలని వైఎస్ షర్మిల పిలుపునిచ్చారు.

# బిటిఎస్ ఇన్వెస్ట్‌మెంట్ 1 పిటిఈ మరియు బోధి ట్రీ సిస్టమ్స్ వీసీసికు చెందిన నిర్దిష్ట వాటాల కొనుగోలును ఆమోదించిన కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:బిటిఎస్ ఇన్వెస్ట్‌మెంట్ 1 పిటిఈకు చెందిన నిర్దిష్ట వాటాల కొనుగోలును కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ఆమోదించింది. ఇది లిమిటెడ్ (బిటిఎస్ ఇన్వెస్ట్‌మెంట్) మరియు బోధి ట్రీ సిస్టమ్స్ విసిసి (బిటిఎస్ విసిసి) ద్వారా ఎన్‌బిసి యూనివర్సల్ మీడియా, ఎల్ఎల్‌సి (ఎన్‌బిసి యూనివర్సల్) కాంపిటీషన్ యాక్ట్, 2002లోని సెక్షన్ 31(1) ప్రకారం కాంకాస్ట్ కార్పొరేషన్ యొక్క పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ.

ప్రతిపాదిత కలయిక బిటిఎస్ ఇన్వెస్ట్‌మెంట్ మరియు బిటిఎస్ విసిసికు చెందిన నిర్దిష్ట వాటాలను ఎన్‌బిసి యూనివర్సల్ కొనుగోలుకు సంబంధించినది. టార్గెట్స్‌లో ఎన్‌బిసి యూనివర్సల్ పెట్టుబడి ద్వారా ప్రతిపాదిత కలయిక ద్వారా వచ్చే ఆదాయంలో కొంత భాగాన్ని వయాకామ్18 మీడియా ప్రైవేట్ లిమిటెడ్ (వయాకామ్18)లో తదుపరి పెట్టుబడి కోసం బిటిఎస్ ఇన్వెస్ట్‌మెంట్ ఉపయోగిస్తుంది.

ఎన్‌బిసి యూనివర్సల్ అనేది యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో విలీనం చేయబడిన బహుళజాతి మీడియా మరియు వినోద సంస్థ. ఇది కామ్‌కాస్ట్ కార్పొరేషన్ యొక్క పూర్తి-యాజమాన్య అనుబంధ సంస్థ. ఇది యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో కూడా విలీనం చేయబడింది మరియు నాస్‌డాక్‌లో జాబితా చేయబడింది. ఎన్‌బిసి యూనివర్సల్ ప్రపంచ ప్రేక్షకులకు వినోదం, వార్తలు మరియు సమాచారం, ఉత్పత్తి మరియు మార్కెటింగ్‌లో నిమగ్నమై ఉంది. ఎన్‌బిసి యూనివర్సల్ ప్రపంచ వ్యాప్తంగా (తి) న్యూస్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ టెలివిజన్ నెట్‌వర్క్‌లు, (తితి) మోషన్ పిక్చర్ కంపెనీ, (తితితి) టెలివిజన్ ప్రొడక్షన్ కార్యకలాపాలు, (తిల) టెలివిజన్ స్టేషన్ల సమూహం, (ల) థీమ్ పార్కులు మరియు (లతి) యాడ్-సపోర్టెడ్ స్ట్రీమింగ్‌లను కలిగి ఉంది మరియు నిర్వహిస్తుంది.

బిటిఎస్ ఇన్వెస్ట్‌మెంట్ అనేది సింగపూర్ చట్టాల ప్రకారం విలీనం చేయబడిన ఒక ప్రైవేట్ కంపెనీ. ఇది ప్రస్తుతం తన పెట్టుబడుల కోసం నిధులను రూపొందించడానికి సార్వభౌమ నిధులు, బహుళజాతి కంపెనీలు మరియు ప్రపంచ సంస్థాగత పెట్టుబడిదారులతో సహా వివిధ పెట్టుబడిదారుల నుండి మూలధనాన్ని సేకరించే ప్రక్రియలో ఉంది. ఆసియా ఇనిషియేటివ్స్ పి టి ఈ. ఎల్ టి డి (ఆసియా ఇనిషియేటివ్‌లు) బిటిఎస్ ఇన్వెస్ట్‌మెంట్ యొక్క సాధారణ ఈక్విటీ షేర్లలో 100% కలిగి ఉంది.ఆసియా ఇనిషియేటివ్‌లను లూపా సిస్టమ్స్ ఎల్ఎల్‌సి (లూపా సిస్టమ్స్) మరియు మిస్టర్ ఉదయ్ శంకర్ సంయుక్తంగా నిర్వహిస్తున్నారు.

హిందూ మహాసముద్ర పరిధిలో ప్రత్యేకంగా భారతదేశంలో మీడియా మరియు వినోదం, విద్య, వినియోగదారుల ఆరోగ్యం మరియు ఇతర వినియోగదారు సంబంధిత రంగాలలో పెట్టుబడులు పెట్టడానికి వివిధ పెట్టుబడిదారుల నుండి మూలధనాన్ని సేకరించే ఉద్దేశ్యంతో బిటిఎస్ విసిసి సింగపూర్ చట్టాల ప్రకారం సింగపూర్ వేరియబుల్ క్యాపిటల్ కంపెనీగా విలీనం చేయబడింది. ఆసియా ఇనిషియేటివ్స్ బిటిఎస్ విసిసికు చెందిన 100% మేనేజ్‌మెంట్ షేర్‌లను కలిగి ఉంది.

## రూ.800 కోట్ల విలువైన భూమిని..

# కేవలం రూ.100 కోట్లకు యశోదా ఆసుపత్రికి దారాదత్తం

## -టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి

హైదరాబాద్ ఏప్రిల్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఇప్పటివరకు ఎవరూ చేయనంత తీవ్ర ఆరోపణలు చేశారు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. యశోదా ఆసుపత్రికి రూ. 800 కోట్ల విలువైన భూమిని కేవలం రూ. 100 కోట్లకు కట్టబెట్టేశా రంటూ సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఇప్పటివరకు ఎవరూ చేయనంత తీవ్ర ఆరోపణలు చేశారు. గులాబీ బాస్ ఆస్తుల విలువ రూ.లక్ష కోట్లు ఉంటాయని.. వాటితోనే దేశ రాజకీయాల్ని ప్రభావితం చేయాలని భావిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. కేసీఆర్ భూముల్ని అమ్మితేనే రూ. 2500కోట్లు వస్తాయని.. ఆ డబ్బుతో రాష్ట్రంలోని నిరుద్యోగులను ఆదుకోవచ్చన్నారు. తాజాగా మీడియాతో మాట్లాడిన ఆయన సంచలన ఆరోపణలు చేశారు.ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రి యశోదా హాస్పిటల్స్ పైనా ఆయన ఆరోపణలు చేశారు. ఆ ఆసుపత్రికి రూ. 800 కోట్ల విలువైన భూమిని కేవలం రూ. 100 కోట్లకు కట్టబెట్టేశారంటూ కేసీఆర్ పై విరుచుకుపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమెరికాకు చెందిన అలెగ్జాండ్రియా అనే కంపెనీకి శేరిలింగంపల్లి మండలంలోని ఖానాపూర్ గ్రామంలో ఐదు ఎకరాల స్థలాన్ని వైద్య ఆరోగ్య రంగంలో రీసెర్చ్ కోసం కేటాయించారని.. ఆ తర్వాత ధరను సవరించి ఎక్కువ ధర చెల్లించాలని హెచ్ఎండీఏ లేఖ రాసిందన్నారు. మారుతి సుజికి సంస్థకు సైతం ఇలాంటి పరిస్థితే ఉందన్నారు.దీంతో.. అలెగ్జాండ్రియా సంస్థ ఆ మొత్తాన్ని చెల్లించకుండానే కోర్టుకు వెళ్లిందని.. కోర్టులో కేసు నడుస్తున్నప్పుడే తెలంగాణ ఆవిర్భించిందన్నారు. ఆ భూమిపై కల్వకుంట్ల మాఫియా కన్ను పడిందని.. అలెగ్జాండ్రియా కంపెనీని బెదిరించి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కేసు ఓడిపోయేలా చేసి రూ. 500 కోట్ల విలువైన భూమిని అలెగ్జాండ్రియాకు ధారాదత్తం చేశారని మండిపడ్డారు.కోర్టు తీర్పుపై ప్రభుత్వం అప్పీలుకు కూడా వెళ్లలేదన్న రేవంత్.. 'ఆ తర్వాత అదే సర్వే నెంబరులో ఉన్న మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని అతి తక్కువకే కొట్టేశారు. ఈ భూమిని యశోదా ఆసుపత్రుల గ్రూప్ నకు గజం రూ. 37611 చొప్పున కొనుగోలు చేసింది. వాస్తవానికి అక్కడ గజం రూ. 2 లక్షల ధర పలుకుతుంది. ఈ భూమి వెనుకున్న భూమికి హెచ్ఎండీఏ గజం రూ. 80వేలకు అప్ సెట్ ప్రైస్ గా నిర్ధారించింది' అంటూ సంచలన స్కాంను బయటపెట్టారు.

లిక్కర్ స్కాంలో ఉన్న పెద్దలకు ఖానామెట్ లో 25 ఎకరాల భూమిని కట్టబెట్టారని.. ఇందుకోసం మంత్రి కేటీఆర్ కు 20 శాతం కమిషన్ ముట్టజెబుతున్నారన్నారు. జూబ్లీహిల్స్ చెక్ పోస్టు.. నాగార్జున సర్కిల్ లోని భవనాలకు అదనపు అంతస్తుల నిర్మాణానికి అనుమతులు ఎలా ఇస్తారో చెప్పాలని మంత్రి కేటీఆర్ నవాలు విసిరారు. తాను చేసే ఆరోపణలు సరికావని నిరూపిస్తే.. తాను ఏ శిక్షకు అయినా సిద్ధమన్నారు. ఉద్యమకారుడినని చెప్పే కేసీఆర్ కు వేల ఎకరాల భూములు.. ఫాంహౌస్ లు ఎలా వచ్చాయి? అని ప్రశ్నించారు. సూటిగా.. ఘాటుగా ఉన్న రేవంత్ ఆరోపణలు ఇప్పుడు సంచలనంగా మారాయి.

# సత్యాగ్రహం ద్వారా సామాజిక న్యాయం కోసం పోరాడిన జోతిబా ఫూలే




రంగా రెడ్డి ఏప్రియల్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);మహాత్మా జోతి రావు పూలే గొప్ప సాంఘీక విప్లవకారుడని, సత్యాగ్రహం ద్వారా సామాజిక న్యాయం కోసం పోరాడిన జ్యోతి బా పూలే నని టాటా మణి ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్ పర్సన్ కె.జ్యోతి అన్నారు. మహాత్మా జోతి రావు పూలే 197 వ జనదినం పురస్కరించుకొని ఉప్పర్ పల్లి లో జోతి రావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కె.జ్యోతి మాట్లాడుతూ హిందూ సమాజంలో శతాబ్దాలుగా నిస్సహాయులుగా పడి ఉన్నవారి కోసం జీవితమంతా శ్రమించిన త్యాగశీలి పూలే. అట్టడుగు వర్గాల ప్రజల గురించి, దీనదశలో ఉన్న రైతుల గురించి, కార్మికుల గురించి, నిస్సహాయస్థితిలో ఉన్న స్త్రీల గురించి ఆలోచించి వారి హక్కులకై పోరాడి వారికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కల్పించిన మహనీయుడు పూలే. ఆయన మామూలు బడిపిల్లలకు చదువు చెప్పిన ఉపాధ్యాయుడే కాదు. సమాజానికే చదువు చెప్పిన మహానుభావుడు. సత్యాగ్రహ మార్గాన్ని ఆచరణలో పెట్టిన మొదటి భారతీయుడు. సత్యం ఎంత కఠినమైనదో ఆయన కూడా అంత కఠినంగా, అచంచలంగానూ ఉండేవాడు. తన అనుచరులెవ్వరినీ అసత్యంతో రాజీపడనిచ్చేవాడు కాదు. స్త్రీలు ,రైతులు, కార్మికులు ,శూద్రులు, అతిశూద్రులు వంటి వర్గాల గురించి వారి ఆర్థిక, సామాజిక పరిస్థితుల గురించి ఆలోచించి, ఆందోళన జరిపి, ఊరేగింపులు నిర్వహించి వారి సమస్యలకు పరిష్కార మార్గాలు చూపి, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి చట్టాలు చేయించటానికి కారణమైనవాడు జ్యోతి రావు ఫూలే. సత్యాగ్రహోద్యమం అనబడే ప్రతిఘటనా శక్తిని మొట్టమొదటి సారిగా ఆచరించి చూపిన భారతీయుడు మహాత్మా జ్యోతి రావు పూలే.అని కొనియాడారు. పుట్టుకతో మానవులందరూ ఒక్కటే అని చాటి చెప్పాడు. దేవుడుని విగ్రహాలలో కాకుండా ప్రకృతిలో, సాటి మనిషిని గౌరవించటం లో ఉంటుంది అని తెలిపాడన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యా అభివృద్ధి పనులను సమర్థిస్తూ, విద్య కొందరికే సొంతం అనే హంటర్ కమిషన్ నివేదికను వ్యతిరేకించాడు. విధవ బ్రాహ్మణ మహిళల కోసం ఆశ్రమాలు నడిపాడు. ఈ దేశంలో మహిళా విద్య కోసం కృషి చేసిన మొదటి మహనీయుడు పూలే.మహనీయుల ఆలోచనలను ఆదర్శంగా తీసుకుందాం ! వారి ఆశయాల సాధన కొరకు కృషిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పి.జగదీష్ పి.ఉషా రాణి. టాటా మణి,సునీత రెడ్డి. శేషు ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మరియు మహిళలు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నా:మంత్రిపువ్వాడ

ఖమ్మం, ఏప్రిల్ 13: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మంజిల్లాలోని చీమలపాడులో జరిగిన అగ్ని ప్రమాద ఘటన మరియు తన తండ్రి పువ్వాడ నాగేశ్వరరావు అనారోగ్యం పరిస్థితుల దృష్ట్యా ఈనెల19న తన పుట్టినరోజు సందర్భంగా జన్మదిన వేడుకలకు తాను దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్టు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రకటించారు. అభిమానులు,కార్యకర్తలు పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు జన్మదిన సంబరాలకు బదులు స్థానికంగా ఇబ్బందుల్లో ఉన్న ప్రజలకు సహాయం చేయాలని ఈ సందర్భంగా మంత్రి విజ్ఞప్తి చేశారు. చీమలపాడు అగ్ని ప్రమాద ఘటన తనను తీవ్రంగా కలచి వేసిందని మంత్రి అజయ్ తెలిపారు.మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కారణంగానే తాను జన్మదిన వేడుకలకు దూరంగా ఉంటున్నట్టు మంత్రి చెప్పారు.

# తెలంగాణా గురుకులాలు దేశానికి తలమానికం: మంత్రి సత్యవతి

హైదరాబాద్ ఏప్రిల్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ):: సీఎం కేసీఆర్ పాలనలో దళిత,గిరిజన విద్యార్థులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుండడం వల్ల గురుకులాలు దేశానికి తలమానికంగా మారాయని రాష్ట్ర గిరిజన, స్త్రీ ,శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్వెల్లడించారు. ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్ విద్యార్థులకు సమ్మర్ క్యాంపుతో పాటు సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్ నిర్వహణ పోస్టర్లను మంత్రుకొప్పుల ఈశ్వర్‌తో కలిసి హైదరాబాద్‌లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ గురుకులాల్లో విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. ఏప్రిల్ 22 నుంచి మే 6వ తేదీ వరకు సమ్మర్ క్యాంపులుజరుగుతాయని తెలిపారు. రాష్ట్రం ఏర్పడక ముందు 91 గురుకులాలు ఉంటే ప్రత్యేక రాష్ట్రంలో అదనంగా మరో 94 గురుకులాలు ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. గతంతో పోలిస్తే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని వివరించారు. గురుకులల్లో చదివే విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన ఐఐటీ-ఎన్ఐటీ విద్యాసంస్థల్లో సీట్లు పొందుతున్నారని స్పష్టం చేశారు. కొవిడ్‌కారణంగా మూడు సంవత్సరాలుగా నిలిపివేసిన సమ్మర్ క్యాంపులను ఈ సంవత్సరం రెట్టింపు ఉత్సాహంతో నిర్వహిస్తున్నామని అన్నారు. మొత్తం 45 చోట్ల సమ్మర్ క్యాంపుల నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడనున్నాడా?

హైదరాబాద్ ఏప్రిల్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: టీ కాంగ్రెస్‌కు కొత్త తలనొప్పి దాపురించింది. మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి పార్టీ వీడనున్నారంటూ ప్రచారం జరుగుతోంది. అయితే ఆయనకు తాజాగా టీపీసీసీ షో కాజ్ నోటీస్ జారీ చేసింది. దీనిపై మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. ఇటీవల మహేశ్వరరెడ్డి పోరుబాట పాదయాత్రను నిర్వహించనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఈ పాదయాత్రకు అధిష్ఠానం బ్రేక్ వేసింది. దీంతో మనస్తాపం చెందిన మహేశ్వరరెడ్డి.. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఈ క్రమంలోనే మహేశ్వర్ రెడ్డి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ టీపీసీసీ నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులకు గంటలోపు వివరణ ఇవ్వాలని టీపీసీసీ ఆదేశించింది. దీనిపై మహేశ్వరరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. "నాకు షోకాజ్ నోటీస్ ఇచ్చే అధికారం పీసీసీకి లేదు.నేను ఏఐసీసీ అమలు కమిటీ చైర్మన్‌ను. నన్ను నియమించింది సోనియా గాంధీ. నాకు నోటీస్ ఇవ్వాల్సింది కూడా ఏఐసీసీ. పార్టీలో కొత్తగా వచ్చిన వారికి నియమావళి తెలవదు. నేను పార్టీ మారుతున్నట్లు నిన్నటి నుంచి నా మీద కొన్ని వదంతులు వస్తు న్నాయి. పదే పదే ఇలాంటి ప్రచారం జరగడం బాధాకరం. నాకు షోకాజ్ ఎందుకు ఇచ్చారో వారే సమాధానం చెప్పాలి. నాకు షోకాజ్ ఇచ్చే అర్హత ఉందా ఆలోచించాలి. నా మీద కొందరు కక్ష సాధింపు చేస్తున్నారు. పార్టీ నుంచి బయటకు పంపే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారో తెలియడం లేదు. రేవంత్ రెడ్డి టీపీసీసీ చైర్మన్ కావాలని కోరుకున్న వ్యక్తిని నేను. ఆయన టీపీసీసీ పీసీసీ చైర్మన్ కావడానికి నా వంతు కృషి చేశా. సీనియర్లు, రేవంత్ మధ్య గ్యాప్ లేకుండా కూడా నేను ప్రయత్నం చేశా" అని పేర్కొన్నారు.

ఏ రోజు నేను పార్టీ గీత దాటలేదు..

ఇంకా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. "ఏ రోజు నేను పార్టీ గీత దాటలేదు. అంతర్గత సమావేశాల్లో మాత్రమే నేను మాట్లాడినా. రేవంత్ వెలుమ కమ్యూనిటీ మీద మాట్లాడినప్పుడు మాత్రమే నేను మాట్లాడలేదు. ఇప్పటికీ రేవంత్ రెడ్డి అంటే నాకు అభిమానం. సీనియర్ల మీటింగ్ నా ఇంట్లో ఉంటే దిగ్విజయ్ కోరిక మేరకు వాయిదా వేశాం. జనరల్ సెక్రటరీని మార్చమని మేము ఎప్పుడూ కోరలేదు. పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటా. షోకాజ్ ఇవ్వడం బాధాకరం. ఖర్గేను కలిసి నిర్ణయం తీసుకుంటా. నేను పార్టీ మారాలంటే బాజాప్త రాజీనామా చేసి వెళతా. నేను పార్టీ మారాలని ఏ రోజు అనుకోలేదునా సమావేశాలకు బీజేపీ నేత అటెండ్ అయ్యారనే ది పచ్చి అబద్ధం. అమిత్ షా ను బీజేపీ పెద్దలను కలిసేవారికి షోకాజ్ ఇచ్చే దైర్యం లేదు. కానీ నాకు ఎందుకు ఇచ్చారో అర్థం కావడం లేదు" అని పేర్కొన్నారు.

# విజ్ఞాన్ ప్రగతి & సైన్స్ రిపోర్టర్ పత్రికల ఆరోగ్య ప్రత్యేక సంచికలను విడుదల చేసిన డిజి, ఐసిఎంఆర్, డైరెక్టర్ సిఎస్ఐఆర్- ఎన్ఐఎస్‌సిపిఆర్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13: తమ ఆరోగ్యం గురించి అనేకమంది ప్రజలు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో, ఇటీవల సంభవించిన కోవిడ్ మహమ్మారి సామాన్య ప్రజలు ఆరోగ్యం, శాస్త్రీయ పరిశోధనకు సంబంధించిన సూక్ష్మాలను తెలుసుకునేందుకు ప్రేరణనిచ్చింది. శాస్త్రీయ సమాచారం అన్నది ప్రవర్తనలో మార్పులు తీసుకువస్తుంది, ఈ దిశలో ప్రముఖ శాస్త్రీయ పత్రికలైన విజ్ఞాన్ ప్రగతి, సైన్స్ రిపోర్టర్ ప్రభావవంతమైన పాత్ర పోషిస్తున్నాయి. సిఎస్ఐఆర్ ప్రముఖ సైన్స్ పత్రికలైన విజ్ఞాన్ ప్రగతి & సైన్స్ రిపోర్టర్ ప్రత్యేక ఆరోగ్య సంచికలను 10 ఏప్రిల్ 2023న ఐసిఎంఆర్ కేంద్ర కార్యాలయంలో విడుదల చేస్తున్న సందర్భంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్) డైరెక్టర్ జనరల్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్ రీసెర్చ్ (డిహెచ్ఆర్) కార్యదర్శి డాక్టర్. రాజీవ్ బాల్ పేర్కొన్నారు.

సిఎస్ఐఆర్ కు చెందిన ఈ రెండు పత్రికలు ఏడు దశాబ్దాల వారసత్వాన్ని కలిగి ఉండటమే కాక, ప్రామాణికమైన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యాప్తి చేయడం ద్వారా సమాజంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే గొప్ప బాధ్యతను నిర్వహిస్తున్నాయని సిఎస్ఐఆర్- ఎన్ఐఎస్‌సిపిఆర్ డైరెక్టర్ ప్రొఫెసర్ రంజనా అగర్వాల్ అన్నారు.

ఈ ప్రత్యేక సంచికలు మానసిక ఆరోగ్యం, సాంక్రమిక వ్యాధులు, జీవన శైలి వ్యాధులు, ప్రసూతి & నోటి ఆరోగ్యం, బాల్య వివాహాల వల్ల కలిగే ఆరోగ్య దుష్పరిణామాలకు సంబంధించిన అనేక ఆరోగ్య సంబంధిత వ్యాసాలు కలిగి ఉన్నాయి. ఈ సంచికలలో వ్యాసకర్తలు ఐసిఎంఆర్ లాబ్స్ లో పనిచేస్తున్న శాస్త్రవేత్తలవడమే కాక, వారంతా కూడా 16 నవంబర్ 2022న సిఎస్ఐఆర్- ఎన్ఐఎస్‌సిపిఆర్ లో జరిగిన వర్క్‌షాప్‌లో కలిసిన ఫలితంగా సాకారమైన పరిణామం. సైన్స్ రిపోర్టర్ ఎడిటర్ శ్రీ హసన జావేద్ ఖాన్, విజ్ఞాన పత్రిక ఎడిటర్ డాక్టర్ మనీష్ మోహన్ గోరె కూడా ఈ కార్యక్రమంలో తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. డిహెచ్ఆర్ సీనియర్ ఆర్థిక సలహాదారు డాక్టర్ రాజీవ్, గోరఖ్‌పూర్ ఆర్ఎంఆర్‌సి డైరెక్టర్ డాక్టర్ రజనీ కాంత్, ఐసిఎంఆర్ విభాగాల అధిపతులు; ఐసిఎంఆర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్నా డోగ్రా , సిఎస్ఐఆర్- ఎన్ఐఎస్‌సిపిఆర్ సీనియర్ శాస్త్రవేత్త సొనాలీ నగర్ & విజ్ఞాన ప్రగతి అసిస్టెంట్ సుభద కపిల్; సైన్స్ జర్నలిస్టు శ్రీ పల్లవ్ బాగ్లా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గేర్ మార్చిన బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్

న్యూఢిల్లీ ఏప్రిల్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: బీహార్ ముఖ్యమంత్రి, జేడియూ అధినేత నితీశ్ కుమార్ గేర్ మార్చారు. ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌ను కలుసుకున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతిపక్షాల ఐక్యత గురించి చర్చించారు. కేంద్రంలో బలంగా ఉన్న నరేంద్ర మోదీ సారథ్యంలోని బీజేపీ ప్రభుత్వాన్ని నిలువరించాలంటే ప్రతిపక్షాలు ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని ఇద్దరూ చర్చించినట్లు సమాచారం. ప్రతిపక్షాలు కలిసి కట్టుగా ఉంటూ కేంద్రం నుంచి మోదీ సర్కారును సాగనంపాలని నిర్ణయించినట్లు సమావేశానంతరం కేజ్రీవాల్, నితీశ్ చెప్పారు. కేజ్రీవాల్ మొదట్నుంచీ కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకిస్తున్నారు. బీజేపీకి ధీటైన జాతీయ ప్రత్యామ్నాయం ఆమ్ ఆద్మీ పార్టీదేనని కేజ్రీవాల్ విశ్వాసం. ఇదే విషయాన్ని ఆయన అనేక వేదికలపై ప్రకటించారు. ఇప్పటికే ఆప్ ఢిల్లీ, పంజాబ్‌లో కాంగ్రెస్ పార్టీని ఓడించి, గోవా, గుజరాత్‌లో ఉనికి చాటుకుని జాతీయ పార్టీ హోదా కూడా పొందింది. ప్రతిపక్షాలకు కాంగ్రెస్ నేతృత్వం అనే అంశంపై కేజ్రీవాల్ నితీశ్‌తో ఏకీభవించే అవకాశాలు తక్కువేనని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. అంతకు ముందు నితీశ్ ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీయాదవ్‌తో కలిసి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే (ఢిల్లీ నివాసానికి వెళ్లారు. అప్పటికే అక్కడకు చేరుకున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వీరికి స్వాగతం పలికారు. అనంతరం అందరూ గ్రూప్ ఫొటోలు దిగారు. ఆ తర్వాత 2024 లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ప్రతిపక్షాల మధ్య ఐక్యతను సాధించడంపై చర్చించారు. కాంగ్రెస్ అనుకూల పార్టీలతో పాటు కాంగ్రెసేతర పార్టీలను కూడా సంప్రదించాలని నిర్ణయించారు. ప్రధాని అభ్యర్థి ఎవరనేదానికన్నా, ప్రతిపక్షాలన్నింటినీ ఒకేతాటిపైకి తీసుకురావడమే లక్ష్యంగా చర్చలు సాగినట్లు సమాచారం. బీహార్‌లో ప్రస్తుతం జేడియూ–ఆర్జేడీ–కాంగ్రెస్ మహాఘట్‌బంధన్ సంకీర్ణ సర్కారు కొనసాగుతోంది. 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 74, జేడియూ 43 స్థానాల్లో గెలుపొందగా ఆర్జేడీ 75 స్థానాల్లో, కాంగ్రెస్ 19 చోట్ల, ఇండిపెండెంట్లు 31 మంది గెలిచారు. 2015 ఎన్నికలతో పోలిస్తే బీజేపీ 21 చోట్ల అదనంగా గెలవగా, జేడియూ 28 చోట్ల ఓడిపోయింది. 2020 అసెంబ్లీ ఎన్నికల తర్వాత జేడియూ–బీజేపీ ఎన్డీయే సర్కారును ఏర్పాటు చేశాయి. అయితే ఆ తర్వాత కొంత కాలానికి 2022 ఆగస్ట్‌లో నితీశ్ బీజేపీకి గుడ్‌బై చెప్పి ఆర్జేడీ, కాంగ్రెస్‌తో చేతులు కలిపారు. సంకీర్ణ సర్కారును ఏర్పాటు చేశారు. 2024 ఎన్నికల్లో ప్రధాని అభ్యర్థి నితీశేనని తొలుత ప్రచారం జరిగింది. అయితే ఆ ప్రచారాన్ని ఆయన తోసిపుచ్చారు. రాహుల్ ప్రధాని అభ్యర్థిత్వానికి మద్దతు కూడా ఇచ్చారు. అయితే ప్రస్తుతం పరిస్థితులు మారిపోయాయి. రాహుల్‌పై అనర్హత వేటు పడటంతో కాంగ్రెస్ తరఫున ప్రధాని అభ్యర్థి ఎవరనేది తేలాల్సి ఉంది. అదే సమయంలో కాంగ్రెస్ నేతృత్వాన్ని ఇష్టపడని అనేక పార్టీలున్నాయి. కొన్ని ప్రతిపక్ష పార్టీలు ఇప్పటికే యూపీఏలో కొనసాగుతున్నారు. ఎన్సీపీ, ఉద్ధవ్ శివసేన ఇప్పటికే కాంగ్రెస్ కూటమిలోనే ఉన్నాయి. స్టాలిన్ కూడా యూపీఏ భాగస్వామిగానే ఉన్నారు. బిజూ జనతాదళ్ అధినేత నవీన్ పట్నాయక్ దాదాపు అన్ని కూటములకూ దూరంగా ఉన్నారు. కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వైఖరి ఈ ఏడాది ఆఖరులో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చే ఫలితాలను బట్టి స్పష్టమౌతుంది. ఇక మమత పశ్చిమబెంగాల్‌లో కాంగ్రెస్‌కు దాదాపు ఉనికి లేకుండా చేశారు. ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో మాత్రం కాంగ్రెస్ గెలిచేసరికి బీజేపీ, సీపీఎం, కాంగ్రెస్‌కు సహకరించడం వల్లే కాంగ్రెస్ అభ్యర్థి గెలిచారని, భవిష్యత్తులో తాను కాంగ్రెస్‌తో చేతులు కలవబోనని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలన్నీ ఎవరికి వారే అన్నట్లుగా ఉండటంతో ముమ్ముందు నితీశ్‌కు అనేక సవాళ్లు ఎదురుకానున్నాయి. అయితే సుదీర్ఘమైన అనుభవమున్న నేతగా, క్లీన్ ఇమేజ్ ఉన్న నేతగా పేరుండటంతో తన చరిష్మాతో విపక్షాలన్నింటినీ నితీశ్ ఏకతాటిపైకి తెస్తారని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

## సుస్థిరమైన భవిష్యత్తు కోసం జీవవారసత్వాన్ని వినియోగించడం అన్న అంశంపై 13 ఏప్రిల్‌న రెండవ వెబినార్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:భారతదేశపు జి20 అధ్యక్షత కింద నిర్వహిస్తున్న ప్రపంచ ఇతివృత్తత్త వెబినార్ల పరంపరలో భాగంగా నాలెడ్జ్ పార్ట్నర్ (విజ్ఞాన భాగస్వామి) అయిన యునెస్కో (ప్యారిస్) సహకారంతో కల్చర్ వర్కింగ్ గ్రూప్ సుస్థిరమైన భవిష్యత్ కోసం జీవ వారసత్వాన్ని ఉపయోగించడం అన్న అంశం పై 13 ఏప్రిల్ 2023న 12.30 నుంచి 8.30 పిఎం (ఐఎస్‌టి) వరకు వెబినార్‌ను నిర్వహించనున్నారు.

జి20 సభ్యులు, అతిథి దేశాలు, అనేక అంతర్జాతీయ సంస్థలు సహా 29 దేశాల నిపుణులను ఒకచోట చేర్చి, జీవన వారసత్వ ప్రాముఖ్యతను, సుస్థిరతలో దాని పాత్రను వెబినార్ ప్రతిఫలించనుంది.

సుస్థిరమైన భవిష్యత్తు కోసం జీవ వారసత్వాన్ని వినియోగించే దృక్పథంతో నిపుణుల దృక్పథంతో కూడిన లోతైన చర్చలను సులభతరం చేయడం సహా సమగ్ర చర్చను ప్రోత్సహించి, పెంపొందించడం ఈ వెబినార్ లక్ష్యం. విజ్ఞానాన్ని పంచుకోవడం, ఉత్తమ ఆచరణలను, అనుభవాలను ఉపయోగించుకోవడం, ఖాళీలను గుర్తించడం, అవసరాలను, జీవ వారసత్వ ఆచరణలను ఉపయోగించుకునే అవకాశాలను ప్రోత్సహించాలన్నది లక్ష్యం.

ప్రత్యక్ష, చర్య ఆధారిత ఫలితాలను రూపొందించడంలో జి20 సభ్యత్వాన్ని ఈ వెబినార్ ప్రతిఫలిస్తుంది.

వారి వారి సమయ క్షేత్రాల ఆధారంగా ఈ ఖండాల వ్యాప్తంగా పంపిణీ అయిన నిపుణులతో మూడు ఉపన్యాస అంశాలను కలిగి ఉంటుంది. ఈ అంశంపై నైపుణ్యం కలిగిన ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఎఒ), ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ), ప్రపంచ మేథో సంపత్తి సంస్థ (డబ్ల్యుఐపిఒ) ప్రతినిధులు వెబినార్‌ను వరుసగా నిర్వహిస్తారు.

జీవ వారసత్వం అనేది సామాజిక ఆచరణలు, సంప్రదాయాలు, తరతరాలుగా అందించిన సమాజ చరిత్ర, గుర్తింపు, విలువలను ప్రతిఫలించే జ్ఞానం. ఇవి సమూహాలకు సామాజిక పెట్టుబడి, సామాజిక ఐక్యతను పెంపొందించడం, తరతరాలకు సాంస్కృతిక కొనసాగింపును ప్రోత్సహించడం దాని లక్ష్యం.

ఈ పద్ధతుల్లో చాలావరకు సహజ వనరుల వినియోగానికి, పునర్వినియోగానికి ప్రాధాన్యతను ఇవ్వడమే కాక, వ్యర్థాలను తగ్గించడం, సామాజిక, ఆర్థిక, పర్యావరణ కారకాల మధ్య సమతుల్యతను కాపాడుకోవడంలో తోడ్పడడమే కాక తద్వారా స్థిరత్వానికి దోహదం చేస్తుంది. కాగా, బహుళజాతి కంపెనీల ద్వారా దేశీయ సమూహాలు వారి సంప్రదాయ పద్ధతుల, నమూనా లేదా జ్ఞాన దుర్వినియోగం వంటి ముప్పును ఎదుర్కొంటున్నాయి. అంతేకాక, ఈ అంశంలో పరిమిత పరిశోధనల కారణంగా, సామాజిక సభ్యుల భాగస్వామ్యం లేకపోవడం వల్ల ఈ అభ్యాసాలు, జ్ఞాన వ్యవస్థల ప్రాముఖ్యతను పూర్తిగా గుర్తించడం జరగలేదు.

దిగువన పేర్కొన్న ప్రపంచ ఇతివృత్తి వెబినార్లు మూడవ, నాలుగవ ప్రాధాన్యతల క్రమంలో 19, 20 ఏప్రిల్‌లో వరుసగా జరుగుతాయి.

## రూ.వేల కోట్లతో భావనపాడు షిప్పింగ్ హార్బర్ - 19న జగన్ భూమి పూజ



అమరావతి, ఏప్రిల్ 13: శ్రీకాకుళం జిల్లా ప్రజలు, మత్స్యకారులు దాదాపు మూడున్నర దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న భావనపాడు షిప్పింగ్ హార్బ ర్ ఎట్టకేలకు నిర్మాణానికి నోచుకోబోతోంది. జిల్లాలోని సంతబొమ్మాళి మండలం భావనపాడు వద్ద షిప్పింగ్ హార్బర్ నిర్మాణానికి పలుమార్లు ఆ ప్రాంతంలో వివిధ కంపెనీలు పరిశీలన చేశాయి. 1996లో అప్పటి చంద్రబాబునాయుడు ప్రభుత్వం కూడా భావనపాడు హార్బర్ నిర్మాణానికి జర్మన్ కంపెనీతో పరిశీలన చేయించింది. అయితే షిప్పింగ్ హార్బర్ నిర్మాణానికి ఆప్రాంతం అనువుగా లేదని, అప్పట్లో చెప్ప డంతో తరువాత కొంత కాలం అది మరుగున పడింది. వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా దీనిపై చర్చలు జరిగినప్పటికీ కార్యరూపం దాల్చలేదు. దీంతో భావనపాడు హార్బర్ నిర్మాణం అనేది ఎన్నికల హామీగా మాత్రమే మిగిలి పోయిందనే విమర్శలు ప్రజలనుంచి వినిపించాయి. 2014 లో చంద్రబాబునా యుడు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మళ్లిట దీని నిర్మాణానికి నడుం బిగించడం జరిగింది. అప్పట్లో తొలుత 6 వేల ఎకరాలలో నిర్మించాలని నిర్ణయించి నప్పటికీ, తరువాత పలుమార్లు పరిశీలనలు, మ్యాప్‌లు తయారు చేసిన తరువాత 2,200 ఎకరాలలో నిర్మించేశలా అదానీ కంపెనీకే అప్పగించాలని కూడా నిర్ణయిం చారు. దీనిపై అప్పట్లో మర్రిపాడు, భావనపాడు, సీతానగరం, శెలగపేట గ్రామా ల్లో భూసేకరణ కూడా చేపట్టారు. అయితే నిర్మాణ పనులు మాత్రం ప్రారం భించలే దు. 2019 ఎన్నికలలో టీడీపీ ప్రభుత్వం అధికారం కోల్పోవడం, వైసీపీ ప్రభుత్వం రావడం జరిగింది. కరోనా కారణంగా తొలి మూడు సంవత్సరాలు దీనిపై వైసీపీ ప్రభుత్వం కూడా పట్టించుకునే పరిస్థితి లేకపోయింది. అయితే తరువాత ఈ హార్బర్ నిర్మాణాన్ని భావనపాడుకు బదులు అదే మండలంలోని విష్ణుచక్రపురం, రాజపు రం, మూలపేట గ్రామాలలో భూసేకరణ చేసి నిర్మించడానికి, ఇందుకోసం గతంలో చెప్పిన విధంగా 2,200 ఎకరాలు కాకుండా కేవలం 650 ఎకరాలలోనే దీనిని నిర్మిం చడానికి నిర్ణయిం చారు. దాదాపు 3 వేల కోట్ల రూపాయలతో దీనిని నిర్మించేందుకు అదానీ కంపెనీకి దీనిని రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఇప్పటికే ఆ మేరకు భూసేక రణ పూర్తిచేసి, రైతులకు ఎకరానికి రూ. 25 లక్షల చొప్పున పరిహారం చెల్లించే చర్యలు కూడా పూర్తిచేసింది. దీంతో భావనపాడు షిపింగ్ హార్బర్ నిర్మాణానికి అన్ని అండం కులు దాదాపు తొలగిపోవడంతో ఈ నెల 19న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చేతులమీదుగా శంకుస్థాపన చేసేందుకు ముహూర్తం నిర్ణయించారు. నిర్వాసితులకు మూలపేట వద్ద పునరావాస కాలనీ నిర్మించేందుకు కూడా చర్యలు చేపట్టారు. దీంతో శ్రీకాకుళం జిల్లా ప్రజలు, మత్స్యకారులు మూడున్నర దశాబ్దాలుగా కలలు కంటున్న హార్బర్ చివరకు నిర్మాణానికి నోచుకుంటోంది. దీనిద్వారా జిల్లాలో పలు పరిశ్రమలకు సంబందించిన ఎగుమతులు, దిగుమతులు సులభతరమవడమే కాకుం డా, మత్స్యసంపదను ఇతర ప్రాంతాలకు పంపించుకునేందుకు వీలుంటుంది. ఈ ప్రాంతం నుంచి మత్స్యకారులు గుజరాత్, చెన్నై వంటి ప్రాంతాలకు వలస వెళ్లకు ండా ఈ ప్రాంతంలోనే చేపలవేట చేసుకుని, ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసు కోవడానికి కూడా అవకాశం ఉ ంటుంది. ఈ ప్రాంతం వాణిజ్యపరంగా బాగా అభి వృద్ధి చెందితే జిల్లాకు ఆదాయం కూ డా భారీగా సమకూరుతుందని, వందలాది మందికి ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడ తాయని అధికారులు తెలియచేస్తున్నారు. ఎన్నికల సంవత్సరంలో దీని శంకుస్థాపన చేస్తున్న నేపథ్యంలో శంకుస్థాపనతోనే ఆగిపోకుండా దీనిని నిర్మాణ పనులు త్వరి తగతిన జరిగేలా జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వం, అధికార యంత్రాగం కృషి చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## ఓటర్ల జాబితా నుండి తొలగించిన పేర్లను పునః పరిశీలించాలి ....!- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్.



సంగారెడ్డి, ఏప్రిల్ 13 (నేటి నిజం ప్రతినిధి) వివిధ కారణాల వల్ల ఓటర్ల జాబితా నుండి తొలగించిన పేర్లను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.

గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్డీఓలు, తహసీల్దార్లు, (ఈ ఆర్ ఓ లు, ఏ ఈ ఆర్ ఓ ల) తో ఎన్నికల జాబితా, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, తదితర అంశాలపై సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ కారణాలతో ఓటరు జాబితా నుండి తొలగించిన వాటిని పునఃపరిశీలించాలన్నారు. అర్హులైన ఏ ఒక్కరి పేరు జాబితా నుండి తప్పిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

పోలింగ్ స్టేషన్ వారీగా క్షేత్ర స్థాయిలో పరిశీలన జరపాలనిసూచించారు.

మృతి చెందిన ఓటర్లు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి పేర్లను తొలగించే విషయంలోనూ ఒకటికి రెండుసార్లు వివరాలను సరి చూసుకోవాలని తెలిపారు. తొలగించిన ప్రతి ఓటరు పేరుకు సంబంధించి స్పష్టమైన కారణాలు, ఆధారాలను పొందుపర్చాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ క్షేత్రస్థాయి పరిశీలన జరుపకుండా, రికార్డులను ధృవీకరించుకోకుండా జాబితా నుండి ఓటర్ల పేర్లు తొలగించకూడదని స్పష్టం చేశారు.

ఓటరు జాబితాలో తమ పేరునుతొలగించారనిఅర్హులైన ఏ ఒక్క ఓటరు నుండి ఫిర్యాదులు రాకుండా జాబితా పకడ్బందీగా, పూర్తి పారదర్శకంగా ఉండాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీఓలు నగేష్, రమేష్ బాబు, అంబాదాస్, తహసీల్దార్లు, ఎన్నికల విభాగం సూపరిండెంట్ మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గ్యాంగ్‌స్టర్ అతీఖ్ అహ్మద్ కుమారుడు అసద్ ఎన్‌కౌంటర్

లక్నోఏప్రిల్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఝాన్సీలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో గ్యాంగ్‌స్టర్ అతీఖ్ అహ్మద్ కుమారుడు అసద్ అతడి సహచరుడు గులాం హతమయ్యారు. వీరిద్దరూ ఉమేశ్‌పాల్ హత్యకేసులో నిందితులు. వీరిద్దరి తలపై ఐదు లక్షల రూపాయల రివార్డ్ కూడా ఉంది. ఉమేశ్ పాల్ హత్య సమయంలో కాల్పులు జరుపుతున్న వీడియోలో అసద్ కూడా ఉన్నారు. ఉమేశ్ పాల్ హత్య తర్వాత అసద్, గులాం లక్నో పారిపోయారు. ఆ తర్వాత కాన్పూర్‌కు, మీరట్‌కు, ఢిల్లీకి వెళ్లినట్లు కూడా తెలిసింది. మధ్యప్రదేశ్‌కు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఝాన్సీ బోర్డర్ వద్ద పోలీసులు తమను గుర్తించినట్లుగా అనుమానించిన వీరిద్దరూ బైక్‌పై పారిపోతూ ఎన్‌కౌంటర్ అయ్యారు. ఇద్దరు డీఎస్పీ ర్యాంక్ అధికారులతో పాటు మొత్తం 12 మంది పోలీసులు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. నిందితులపై మొత్తం 42 రౌండ్ల బుల్లెట్లు కాల్చినట్లు తెలిసింది. ఉమేశ్ పాల్ హత్య కేసులో అతీఖ్ అహ్మద్‌ను, అతడి సోదరుడు అష్రఫ్‌ను పోలీసులు ప్రయాగ్‌రాజ్ ఎంపీ, ఎమ్మెల్యేల న్యాయస్థానంలో ప్రవేశపెట్టిన రోజే ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. వాస్తవానికి నిన్న గుజరాత్ సబర్మతీ జైలు నుంచి అతీఖ్ అహ్మద్‌ను, అతడి సోదరుడు అష్రఫ్‌ను రోడ్డు మార్గం గుండా ప్రయాగ్‌రాజ్‌కు తీసుకువచ్చారు. 2005లో జరిగిన బీఎస్పీ ఎమ్మెల్యే రాజు పాల్ హత్య కేసులో ఉమేశ్ పాల్ సాక్షి. న్యాయవాది కూడా. ఆయన్ను ప్రయాగ్‌రాజ్‌లో ఇంటివద్దే ఈ ఏడాది ఫిబ్రవరి 12న పట్టపగలు కాల్చి చంపారు. ఉమేశ్ పాల్‌కు రక్షణగా ఉన్న సిబ్బంది కూడా నాడు కాల్పుల్లో చనిపోయారు. కాల్పులు జరుపుతున్న వీడియోలో అతీఖ్ అహ్మద్ కుమారుడు అసద్ స్పష్టంగా కనిపించారు. నాడు పగటివేళ జరిగిన ఉమేశ్ పాల్ హత్యోదంతంతో ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేశాయి. యూపీలో శాంతిభద్రతలు లోపించాయని ఆరోపించాయి. ఘటన జరిగిన నాటినుంచీ పోలీసులు కాల్పులు జరిపి పరారైన అసద్, గులాం కోసం వెతికారు. చివరకు నిందితులిద్దరూ ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారు. ఎమ్మెల్యేగా ఐదుసార్లు, సమాజ్‌వాదీ పార్టీ తరఫున ఒకసారి ఎంపీగా కూడా గెలిచిన అతీఖ్ అహ్మద్‌పై వందకు పైగా కేసులున్నాయి. 2005లో బీఎస్పీ ఎమ్మెల్యే రాజు పాల్ హత్య కేసుతో పాటు ఇటీవల జరిగిన మరో ఘటనతోనూ అతీఖ్‌కు సంబంధాలున్నాయి. తన తమ్ముడిని ఓడించాడనే కసితో ఎమ్మెల్యేగా ఎన్నికైన రాజు పాల్‌ను 3 నెలలకే చంపేశాడు. అప్పటికి రాజు పాల్‌కు వివాహమై 9 రోజులు మాత్రమే. నాడు రాజు పాల్ హత్య కేసులో సాక్షిగా ఉన్న ఉమేశ్‌పాల్‌ను కిడ్నాప్ చేసి హతమార్చిన కేసులో అతీఖ్ అతడి సోదరుడు ప్రస్తుతం ప్రయాగ్‌రాజ్ ఎంపీ, ఎమ్మెల్యేల న్యాయస్థానంలో హాజరౌతున్నారు. మరోవైపు ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన అసద్, గులాం మృతదేహాలను పోలీసులు ఝాన్సీ మెడికల్ కాలేజ్‌కు తరలించారు. ఎన్‌కౌంటర్ అనంతరం శాంతి భద్రతల పరిస్థితిపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పోలీస్ ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఆపరేషన్‌లో పాల్గొన్న పోలీసులను అభినందించారు.

## బీబీసీ ఇండియా పై తాజాగా ఈడి కేసు

న్యూ ఢిల్లీ ఏప్రిల్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ప్రముఖ మీడియా సంస్థ బ్రిటీష్ బ్రాడ్ కాస్టింగ్ ఇండియా పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తాజాగా కేసు నమోదు చేసింది. విదేశీ నిధుల వ్యవహారంలో బీబీసీ ఫెమా నిబంధనలను ఉల్లంఘించినట్లు తెలిపింది. ఈ కేసు విచారణతో భాగంగా ఆర్థిక లావాదేవీల వివరాలను సమర్పించాలని బీబీసీ ఇండియాను ఈడీ ఆదేశించింది. అదేవిధంగా విదేశీ రెమిటెన్సుల వివరాలను కూడా పరిశీలిస్తున్నట్లు ఈడీ వర్గాలు తెలియజేశాయి .కాగా బీబీసీ ఇండియాకార్యాలయంలో గతంలో ఐటీ శాఖ తనిఖీలు నిర్వహించిన సంగతి విదితమే. అయితే ఆ తనిఖీలను 'సోదాలు కాదని, సర్వే' అని అధికారులు తెలిపారు. గోద్రామారణకాండ వెనుక అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్రమోదీప్రమేయం ఉందంటూ గతంలో బీబీసీ ఓ వివాదాస్పద డాక్యుమెంటరీని ప్రసారం చేసింది. ఇది జరిగిన కొద్ది రోజులకే ఈ తనిఖీలు చోటుచేసుకోవడం గమనార్హం. గుజరాత్ అల్లర్లలో ప్రదాని మోదీ హస్తం ఉందని 'ఇండియా: ద మోదీ క్వశ్చన్' పేరిట రెండు భాగాలుగా విడుదలైన డాక్యుమెంటరీలో బీబీసీ పేర్కొంది. కాగా దీనిపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అల్లర్లపై న్యాయస్థానాల్లో మోదీకి క్లీన్‌చిట్‌లభించాక కూడా ఇలా అభాండాలు మోపడమేమిటని భారతీయ జనతా పార్టీ తీవ్ర

## అభివృద్ధి పనులు త్వరగా గ్రౌండింగ్ చేయాలి : కలెక్టర్ నిశాంత్ కుమార్




అమరావతి, ఏప్రిల్ 13: అభివృద్ధి పనులు త్వరగా గ్రౌండింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అత్యంత ప్రాధాన్యత పనులకు నామినేషన్ లు, అగ్రిమెంట్ లు, గ్రౌండింగ్ పూర్తి అయిన వాటికి బిల్లులు చెల్లింపులు జరగాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. గురువారం కలెక్టర్ కార్యాలయం నుండి ఎంపీడీవోలు, పంచాయతీ రాజ్, ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులతో అభివృద్ధి పనుల ప్రగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గడప గడపకు మన ప్రభుత్వం పనులకు నిధుల కొరత లేదని స్పష్టం చేశారు. త్వరగా గౌండింగ్ అయ్యేలా ఎంపీడీఓలు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. క్రాష్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో తాగునీటి బోర్లు మరమత్తులు చేసి నీటి ఎద్దడి లేకుండా పనులు జరిపించాలని ఆయన ఆదేశించారు. ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, నిర్లక్ష్యంవహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా నిరుద్యోగ యువతకు ఆసక్తి కలిగిన రంగంలో నైపుణ్యాన్ని పెంపొందించి ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం స్కిల్ డెవలప్మెంట్ హబ్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో కనీసం 30 వేల మంది నిరుద్యోగుల రిజిస్ట్రేషన్ నమోదుకు గ్రామ వాలంటీర్లు, ఎపిఎంలు కృషి చేయాలని ఆయన ఆదేశించారు. నిరుద్యోగ యువత రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వీ.ఆర్.క్రిష్ణా జీ, జిల్లా గ్రామీణ నీటి సరఫరా ఇంజనీరింగ్ అధికారి ప్రభాకర రావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో సిఎస్ సమీక్ష



హైదరాబాద్, ఏప్రిల్ 13 :: ఈ నెల 14న అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ రోజు బి.ఆర్.కె.ఆర్ భవన్ లో జరిగిన సమావేశంలో, ప్రముఖుల వాహనాల రాకపోకల కోసం నిర్దేశించిన అలైటింగ్ పాయింట్ల వద్ద తగు ఏర్పాట్లు చేయాలని సి.ఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. మంత్రులు , ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు , వివిధ కార్పొరేషన్ చైర్మన్ లు, మున్సిపల్ మేయర్లు, జెడ్పీ చైర్మన్ లు, మున్సిపల్ చైర్ పర్సన్ లు, ప్రజాప్రతినిధులు, ఐఏఎస్, ఐపిఎస్, నేషనల్ మీడియా ప్రతినిధులు, ఇతర ప్రముఖులు సమావేశానికి హాజరవుతున్నందున వారికి అసౌకర్యం కలగకుండా వేరు వేరుగా అలైటింగ్ పాయింట్లను ఏర్పాటు చేయాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సంబంధించి మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, మన రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఎక్కువ సంఖ్యలో అతిథులు హాజరవుతున్నందున, వాహనాల హాల్టింగ్ పాయింట్లు కూడా సమీపంలో ఏర్పాటు చేసుకోవాలని సి.ఎస్ సూచించారు. సమావేశానికి వస్తున్న అతిథులు, కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా త్రాగు నీరు, మజ్జిగ, స్నాక్స్, పానీయాలు పంపిణీ చేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జి.హెచ్.యం.సి అధికారులను ఆదేశించారు. ప్రజలు వీక్షించాడానికి ఒఇఇ తెరలు కూడా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధులతో పాటు జిల్లాల నుంచి వచ్చే ప్రజలకు సరైన సీటింగ్ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను సి.ఎస్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిజిపి అంజనీ కుమార్, మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్, పంచాయతీ రాజ్ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, జీఏడీ కార్యదర్శి శేషాద్రి , ఆర్ అండ్ బీ శాఖ కార్యదర్శి శ్రీనివాస్‌రాజు, ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్, ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్ యోగితా రాణా ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం జిల్లాల నుండి ప్రజలను తరలించడానికి చేసిన ఏర్పాట్లును కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ లో సి.ఎస్ సమీక్షించారు. మండల కేంద్రాలలో బస్సులు ముందు రోజే సిద్ధంగా ఉంచాలని, బస్సులో ప్రయాణించే వారికి అల్పాహారంతో పాటు మధ్యాన్నం , రాత్రి భోజన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రతి బస్సులో పోలీస్ సిబ్బంది తో పాటు ఒక ఎస్కార్ట్ ఆఫీసర్ ఉండాలని అన్నారు. ప్రజాప్రతినిధులకు ఆహ్వానం పత్రికలు అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులు అందరు కృషి చేయాలని సి.ఎస్ కోరారు.

## జట్టుగా పనిచేసి ఫలితాలు సాధిద్దాం : కలెక్టర్ నాగలక్ష్మి



అమరావతి, ఏప్రిల్ 13: గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని ప్రభుత్వ శాఖల మధ్య ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలులో అత్యుత్తమ సమన్వయం వుండాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమం ఏదైనా పలు శాఖలు కలసి సమన్వయంతో సమిష్టిగా ఒక జట్టుగా పనిచేస్తేనే విజయవంతం అవుతాయని, ఆశించిన ఫలితాలు సాధించగలమన్నారు. అందువల్ల ఆయా శాఖల జిల్లా అధికారులు తమ శాఖల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది ఇతర శాఖలతో సమన్వయంగా పనిచేసి కార్యక్రమాలు అమలు చేసేలా బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం గురువారం కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి సమావేశమయ్యారు. జిల్లాలో పరిపాలన పరమైన అంశాల్లో ఏవిధంగా వ్యవహరించాలనే అంశంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అధికారులు సమయపాలన పాటించాలని సమావేశాలకు నిర్దేశించిన సమయానికి హాజరు కావాలని జిల్లా కలెక్టర్ స్పష్టంచేశారు. ప్రభుత్వ శాఖలకు సంబంధించి ఎదురయ్యే కోర్టు కేసుల్లో సంబంధిత శాఖల అధికారులు సకాలంలో తగిన విధంగా కౌంటర్లు దాఖలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. చివరి నిముషం వరకు కౌంటర్లు దాఖలు చేయకుండా నిర్లక్ష్యంగా వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇ–ఆఫీసు విధానంలో వచ్చిన ఫైళ్లనే పరిశీలించడం జరుగుతుందని స్పష్టంచేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గణపతిరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ శ్రీకర్, జిల్లా అటవీ అధికారి ఎస్.వెంకటేష్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతోత్సవాన్ని విజయవంతం చేయాలి.. !-జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్.

సంగారెడ్డి, ఏప్రిల్ 13 (నేటి నిజం ప్రతినిధి) ఈనెల 14న జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతోత్సవాన్ని జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ గురువారం నాడు ఒక ప్రకటనలో కోరారు.

డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జయంతోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈనెల 14న పాత బస్టాండ్ వద్దగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఉదయం 9,:00 గంటలకు పుష్పమాలంకరణ గావించి, అనంతర అక్కడే బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఇట్టి కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, అనధి కారులు, వివిధ సంఘాల నాయకులు హాజరు కానున్నట్లు తెలిపారు.

ఇట్టి జయంతోత్సవంలో వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ప్రజలు, అధికారులు ,ఉద్యోగులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

# ఎమ్మెల్యే రమేష్ బాబును కలిసిన రైస్ మిల్లర్లు



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 13: (నేటినిజం ప్రతినిధి): శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబుని ఇటీవల నూతనంగా ఎన్నికైన రాజన్న సిరిసిల్ల జిల్లా రా రైస్ మిల్లర్ల అసోసియేషన్ గురువారంమర్యాదపూర్వకంగా కలిశారురు. ఈ సందర్భంగా రైస్ మిల్లుల సమస్యలపై వారు ఎమ్మెల్యేదృష్టితీసుకువచ్చారు.

ధాన్యం సేకరణ, కస్టమ్ మిల్లింగ్ తదితర అంశాలపై చర్చించారు. ఏమైనా ఇబ్బందులు వుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానని శాసనసభ్యులు వారికి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పబ్బ నాగరాజు, ప్రధాన కార్యదర్శి వెన్నమనేని వంశీ కృష్ణారావు, ఉపాధ్యక్షులు బండం వెంకటేశం ఉన్నారు.

# క్షేత్ర పర్యటనలు విద్యార్థుల జ్ఞాన సముపార్జనకు తోడ్పాటునందిస్తాయి

## -అగ్రహారం కళాశాల డాక్టర్ ప్రిన్సిపాల్ వడ్లూరి శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 13: (నేటినిజం ప్రతినిధి): సిరిసిల్ల (అగ్రహారం) ప్రభుత్వ డిగ్రీ కళాశాలకి చెందిన సైన్స్ విద్యార్థులు గురువారం రగుడులోని రిసోర్స్ కంపోస్ట్ పార్క్ ని సందర్శించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ తెలిపారు.

ఈ సందర్భంగా కళాశాల వృక్షశాస్త్రం విభాగం, జంతుశాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో 20 మంది బీఎస్సీ (బీజెడ్సీ) విద్యార్థులు తమ ప్రాక్టికల్ స్టడీలో భాగంగా ఈ క్షేత్ర పర్యటన చేశారని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా వారు రిసోర్స్ కంపోస్ట్ పార్క్ లోని డంప్ యార్డు, పొడి వ్యర్థ వనరుల సేకరణ కేంద్రం, ఫీకల్ స్లడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్, వర్షపు నీటి ఇంకుడు గుంతలు, ప్లాంటేషన్ బ్లాకులు, తదితర యూనిట్ల పని విధానాలను, వ్యర్థాల సేకరణ, ప్రాసెసింగ్, వర్మి కంపోస్ట్ తయారుచేసే విధానాలపై ప్రత్యక్షంగా చూపి విద్యార్థులకి అవగాహన కల్పించినట్లు వృక్షశాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకుడు వై. నారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్దిదారుడికి రూ 1.25 లక్ష ఎల్ఓసీ అందజేత



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 13: (నేటినిజం ప్రతినిధి): చందుర్తి మండలం రామారావు పల్లె గ్రామానికి చెందిన నల్ల ఆదిరెడ్డి గత కొంతకాలంగా కీళ్ల సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయం శాసనసభ్యులు రమేష్ కి తెలుపగా, వారు వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 1,25,000 రూపాయల విలువగల ఎల్ఓసీని గురువారం వేములవాడలోని సంగీత నిలయంలో ఆదిరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న నాకు ఒక లక్ష 25 వేల రూపాయల విలువగల ఎల్వోసీ ఇచ్చి ఆదుకున్న ఎమ్మెల్యే రమేష్ బాబుకి రుణపడి ఉంటామని సంతోషం వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మేకల ఎల్లయ్య మాట్లాడుతూ మంజూరు ఇచ్చిన సీఎం కేసీఆర్ కి, కృషి చేసిన శాసన సభ్యులు డాక్టర్ చెన్నమనేని రమేశ్ బాబుకి మండల బీఆరేఎస్ పార్టీ తరుపున, లబ్ధిదారుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మేకల ఎల్లయ్య, సర్పంచులు ఆయిలేని కమలాకర్ రావు, లింగంపల్లి కరుణాకర్, నాయకులు బైరగోని రమేష్, అడ్డగట్ల ఆనందం, మారుపాక మధు, నీరేటి కిరణ్ కుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వైద్య పరీక్ష శిభిరం

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 13: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో హైద్రాబాద్ యశోద హాస్పిటల్స్ వారిచే గురువారం ఓపెన్ స్లాబ్ లో ఉచిత వైద్య పరీక్ష శిభిరాన్ని నిర్వహించారు.

ఈ వైద్య శిబిరాన్ని ఏఈఓ ప్రతాప నవీన్, ఆలయ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు శ్రీరాములు, రాష్ట్ర టీఎన్జీఓ కార్యవర్గ సభ్యుడు చంద్రశేఖర్ ప్రారంభించారు.

ఇందులో సుమారుగా 172 మంది రెగులర్, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొని జిఆర్బిఎస్, ఈసిజి, బిపి, 2డిఎకో, మొదలగు టెస్ట్ లు ఉచితంగా చేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగుల సంఘం నాయకులు శ్రీనివాస్ శివ, రాజేందర్, రాంకిషన్ వంశీ ,నరసయ్యలతో పాటుగా యశోద హాస్పిటల్ సిబ్బంది డా.ప్రణతి జెనరల్ మెడిసిన్, డా.పృధ్వి కార్డియో, డా.సందీప్, డిజిఎం సత్యారెడ్డిహరీష్ రెడ్డి మేనేజర్ పాల్గొన్నారు.





దేశానికి దిక్సూచి తెలంగాణ దళితబంధు

దళితుల స్వావలంబన కోసం వినూత్న విప్లవాత్మక పథకం.
దేశంలోనే కాదు ప్రపంచంలోనే మరెక్కడా లేని అతిపెద్ద నగదు బదిలీ పథకం.

- దళితకుటుంబం తమకు వచ్చిన, నచ్చిన ఉపాధి లేక వ్యాపారం ప్రారంభించడానికి 10 లక్షల రూపాయల భారీ మొత్తాన్ని ఉచిత గ్రాంటు రూపంలో ప్రభుత్వం అందిస్తున్నది.
- తిరిగి చెల్లించవలసిన అవసరం లేదు, బ్యాంకు లింకేజీ లేదు. • ఇప్పటి వరకు దళితబంధు పథకం ద్వారా రూ. 3,832 కోట్ల ఖర్చుతో 38,323 దళిత కుటుంబాలకు లబ్ధి చేకూరింది. మేలైన ఉపాధి మార్గాన్ని ఎంచుకొని మెరుగైన జీవితాన్ని పొందారు. • ఈ ఆర్థిక సంవత్సరంలో దళితబంధు ద్వారా 1,77,000 మందికి లబ్ధి చేకూర్చేందుకు బడ్జెట్‌లోరూ.17,700 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. దశల వారీగా రాష్ట్రంలోని అన్ని దళిత కుటుంబాలకూ ప్రభుత్వం దళితబంధు ప్రయోజనాలు అందించనుంది.

ఎస్.సి. సబ్ ప్లాన్ : దళిత సామాజిక వర్గ సంక్షేమం కోసం ఏడేండ్లలో చేసిన మొత్తం ఖర్చు రూ.1,13,192 కోట్లు

దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల ప్రజల జనాభా దామాషాకు అనుగుణంగా నిధుల కేటాయింపు జరిగే విధంగా ఎస్.సి. ప్రత్యేక ప్రగతి నిధి చట్టాన్ని ప్రవేశపెట్టింది.

- ఒక ఆర్థిక సంవత్సరంలో ఎస్.సి. వర్గాలకు కేటాయించిన నిధులు ఖర్చు చేయకపోతే వాటిని తరువాతి ఆర్థిక సంవత్స రానికి బదిలీ చేయాలనే నిబంధనను చట్టంలో పొందు పరిచిన ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ ప్రభుత్వం.
- 2004 నుండి 2014 వరకు దశాబ్ద కాలంలో ఆనాటి ప్రభుత్వం ఎస్.సి. సామాజిక వర్గ ప్రజల సంక్షేమానికి ఖర్చు చేసిన నిధుల మొత్తం 16,000 కోట్ల రూపాయలు మాత్రమే.
- తెలంగాణ ప్రభుత్వం ఏడేండ్లలో ఎస్.సి. సామాజిక వర్గ ప్రజల సంక్షేమానికి ఖర్చు చేసిన నిధుల మొత్తం 1,13,192 కోట్ల రూపాయలు.
- ఇది తెలంగాణ ప్రభుత్వానికి ఎస్.సి. సామాజిక వర్గ ప్రజల సంక్షేమం పట్ల ఉన్న చిత్తశుద్ధికి బలమైన నిదర్శనం.

చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వ్యాపారాల్లో దళితులకు 15% రిజర్వేషన్

దేశంలో ఎక్కడా లేని విధంగా లాభసాటి వ్యాపారాలైన ఫెర్టిలైజర్ షాపులు, మెడికల్ షాపులు, మద్యం షాపుల లైసెన్సుల కేటాయింపుల్లో షెడ్యూల్ కులాల వారికి 15 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించిన ఏకైక ప్రభుత్వం.

విదేశాలలో ఉన్నత విద్యకు రూ. 20 లక్షల స్కాలర్ షిప్

విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించే షెడ్యూల్డ్ కులాల విద్యార్థినీ విద్యార్థులకు 20 లక్షల రూపాయల అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్‌ను తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్నది
దేశంలో ఇంత పెద్ద మొత్తంలో స్కాలర్ షిప్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

1001 గురుకుల విద్యాలయాలు

- బలహీన వర్గాల విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాలతో విద్యను అందించాలనే ఉన్నత లక్ష్యంతో ప్రభుత్వం 1001 గురుకుల విద్యాలయాలను అందుబాటులోకి తెచ్చింది.
- మేలైన వసతులతో పాటూ ఇంగ్లీష్ మీడియంలో ప్రామాణిక విద్యను అందిస్తున్నది. అంత ర్జాతీయ స్థాయిలో పోటీని తట్టుకునే విధంగా విద్యార్థులకు శిక్షణనిస్తున్నది.
- గురుకుల విద్యాలయాలలో చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులు జాతీయ అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థలలో ప్రవేశాలను సాధిస్తున్నారు.

తెలంగాణ ఆచరిస్తున్నది..
దేశం అనుసరిస్తున్నది


IN THE COURT OF THE HON'BLE CHAIRMAN MACT CUM X ADDL. CHIEF JUDGE CITY CIVIL COURT AT HYDERABAD

O.P. NO.287 OF 2022

Between:

**Perepally Radhamma** .....Petitioner

And

**Anuraga Malini and Others** ..Respondents

To

3. Chiluku Jayanth Babu S/o. Sambashiva Rao, Occ:Driver of Crime Vehicle O/O:RTO Office Sampada Homes, Manneguda Adibatla, Ranga Reddy Dist. ...R3

Please take Notice that the above named Petitioner filed above OP against you and other for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favor of the Petitioner. The Hon'ble Court posted the above case on **19/04/2023** at 10.30 a.m. for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)

**M/S. MATHAM VISHWANATH**
**Advocate**
H.No.6-3-354/8/6, Hindi Nagar Panjagutta, Hyderabad.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. RNI No.52865/93. E-mail : netinijam93@gmail.com.